

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 28-6-2025 పేజీలు: 21




# ఘనంగా జగన్నాథుని రథయాత్ర



**విశాఖపట్నం మేజర్ న్యూస్:** విశాఖ పాత నగరం వన్ టౌన్ లో జగన్నాథ స్వామి వారి తొలిరథాయాత్ర ఘనంగా జరిగింది. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుల, తప్పిటి గుళ్ళు కోలాటం తో యాత్ర వైభవంగా జరిగింది. ముందుగా శుక్రవారం ఉదయం కొత్త రోడ్డు వద్ద ఉన్న జగన్నాథ స్వామి వారి ఆలయంలో నుంచి సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారిని రథంపై ఉంచారు. శుక్రవారం ఉదయం భక్తులు (తరువాయి 7వ పేజీలో)

## కూటమిలో కొట్లాట



- మంత్రి సాక్షిగా తిరగబడ్డ జనసేన నేతలు
- ఫ్లెక్సీల్లో ఫోటోల కోసం గిడిజాలలో ఘర్షణ

**విశాఖపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్ :** ఫ్లెక్సీల్లో తమ నేతల ఫోటోలు లేవని జనసేన నేతలు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రతీ సారీ ఇదే తంతు జరుగుతోందంటూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్ధసారధి ముందే ఘర్షణకు దిగారు. శుక్రవారం ఆనందపురం దరి గిడిజాలలో మంత్రి పార్ధసారథి మీటింగ్ వేదిక వద్ద కూటమి నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బహిరంగ (తరువాయి 2వ పేజీలో)

దేశంలోనే నెం.1 శిక్షణా కేంద్రంగా

## సూపర్ ఈసీబీసీ



- విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన 'కూటమికి' లేదు
- ఉత్తమ సాంకేతికత, శిక్షణతో విద్యుత్ ప్రమాదాల తగ్గుదల
- రాష్ట్ర వ్యాప్తంగా 13 నెలల్లో 180 కారుణ్య నియామకాలు
- విశాఖ సూపర్ ఈసీబీసీ ప్రారంభోత్సవంలో విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి

**విశాఖపట్నం , జూన్ 27, మేజర్‌న్యూస్ :** వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నంలో రూ.14 కోట్ల వ్యయంతో నిర్మించిన సూపర్ ఈసీబీసీ భవనాన్ని శుక్రవారం ఆయన (తరువాయి 2వ పేజీలో)

పేదలందరికీ పక్కా

## ఇళ్లు కట్టిస్తాం





2వ పేజీలో

- గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని గృహ నిర్మాణ లేవుట్ల పరిశీలన
- లబ్ధిదారులతో మాటామంతి

గ్లోబల్ వేదికపై మెరిసిన

## గ్రేటర్ విశాఖ

బ్లూమ్‌బెర్గ్ మేయర్స్ ఛాలెంజ్ 2025 ఫైనలిస్ట్‌గా ఎంపిక




**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖ నగరం, బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక మేయర్స్ ఛాలెంజ్ 2025 లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 నగరాలలో ఒకటిగా గ్రేటర్ విశాఖ నిలిచిందని మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నగరాల వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఈ 6వ ఎడిషన్ (తరువాయి 2వ పేజీలో)

తాగునీటికి ఇబ్బందులు లేకుండా

## చర్యలు తీసుకోండి: మేయర్



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్ :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ తాగునీటి విభాగం అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మెలో ఉన్నం దున ప్రజలకు అందించే తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ తాగునీటి విభాగం ఇంజనీరింగ్ అధికారులను శుక్రవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. (తరువాయి 2వ పేజీలో)

జీవీఎంసీ స్థాయి సంఘంలో

## పలు అభివృద్ధి పనులకు ఆమోదం

మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

జివిఎంసి పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో 8 మంది స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 286 ప్రధాన (తరువాయి 7వ పేజీలో)

## జుత్తాడా హంతకునికి మరణశిక్ష

నాలుగేళ్ళ తర్వాత తీర్పు విలువరించిన 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు



7వ పేజీలో

అప్పలరాజు చేతిలో హత్యకు గురైన ఆరుగురు కుటుంబ సభ్యులు

# పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తాం

**విశాఖపట్టణం, జూన్ 27, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేదలందరికీ సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఎన్.టి.ఆర్. కాలనీల్లోని పెండిరగ్ పనులను అతి త్వరలోనే పూర్తి చేసి ఇళ్లను అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని గిడిజాల, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని పైడివాడ అగ్రహారం గృహ నిర్మాణ లేఅవుట్లను స్థానిక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేశ్ బాబులతో కలిసి ఆయన సందర్శించారు. నిర్మాణాల కోసం అందుబాటులో ఉంచిన ఇనుము, ఇసుక, ఇతర ముడిసరుకులను, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఆయా లేఅవుట్లలో ఉన్న తాజా పరిస్థితిని పరిశీలించి అక్కడి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేవుట్ల పరిధిలో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళిక లేకపోవటం వల్ల ఇబ్బందులు తలెత్తాయని, ఆ లోపాలను సరిదిద్ది నాణ్యమైన రీతిలో ఇళ్లను నిర్మించి పేదలందరికీ అందజేస్తామని మంత్రి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకొని సొంతిటి కళను నెరవేర్చుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చిందని, ఆ మేరకు ప్రస్తుతం అందిస్తున్న నగదుకు అదనంగా బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, మైదాన ప్రాంత ఎస్టీలకు రూ.75వేలు, గిరిజన ప్రాంతాల్లో ఉండే ఎస్టీలకు రూ.1లక్ష అదనపు సాయం అందిస్తామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి 3 సెంట్లు, పట్టణ ప్రాంతం వారికి 2 సెంట్లు స్థలం ఇస్తామని పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్. కాలనీలకు సమీపంలో దుకాణ సముదాయాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, పేద ప్రజల ఆర్థిక శక్తి పెరిగేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.

### అవకతవకలపై లోతైన విచారణ జరిపిస్తాం...

గృహ నిర్మాణ లేఅవుట్లలో, ఇళ్ల నిర్మాణాల విషయంలో జరిగిన అవకతవకలపై లోతైన విచారణ చేయిస్తామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారధి హెచ్చరించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారం లేఅవుట్ల సందర్శనలో స్థానిక నేతలు, ప్రజలు కొన్ని సమ్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆయన తప్పు చేసిన వారిని విడిచిపెట్టబోమని పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని గుత్తేదార్లను అవసరమైతే తొలగిస్తామని చెప్పారు. అనర్హులు ఉంటే వారిని కూడా తొలగిస్తామని, అర్హులైన వారికి తిరిగి మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఆయా లేఅవుట్లలో ఇంకా ప్లాట్లు మిగిలి ఉన్నాయని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. అర్హత ఉండి ఇల్లు రానివారు ఉంటే వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారంలో అక్కడి స్థానికులు మంత్రితో మాట్లాడుతూ ఇక్కడ విశాఖ నగరానికి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని, స్థానికులమైన మాకు ఇవ్వలేదని చెప్పగా మంత్రి సానుకూలంగా స్పందించారు. పీఎంఏవైలో భాగంగా ఇళ్లు రానివారిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చేసే పనిలో చిత్తశుద్ధి గతంలో లోపించిందని.. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాదని పేర్కొన్నారు.

### సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నాం...

67.50 కోట్ల మందికి తల్లికి వందనం ఇస్తున్నామని, పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచామని, రూ.మూడు నుంచి నాలుగు వేలకు పెంచి 65 లక్షల మందికి ఇస్తున్నామని మంత్రి పార్థసారధి వెల్లడిరచారు. పేదల సంక్షేమం, యువత ఉద్యోగాల కోసం ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, ఆయన వల్ల రాష్ట్రానికి విరివిగా పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే కొంతమంది గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షంపై మంత్రి పరోక్షంగా విమర్శలు సంధించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు మాట్లాడుతూ త్వరితగతిన మౌలిక వసతులు కల్పించాలని, అదనపు ఆర్థిక సాయం మంజూరు చేసి పండగ వాతావరణంలో ఇళ్లను ప్రారంభించేందుకు సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మిగిలిన సైట్లను స్థానిక ప్రజలకు కేటాయించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. రెండు చోట్లా మంత్రి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ లేఅవుట్ల సందర్శనలో మంత్రితో పాటు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ గ్రోవర్స్, ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఇతర ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీ వి. మణిరామ్, డీడీ కె. సదారావు, ఇతర అధికారులు ఉన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# సూపర్ ఈసీబీసీ

ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగుల శిక్షణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన సూపర్ ఈసీబీసీ భవనం దేశంలోనే అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈసీబీసీ నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన ఈ భవనం ద్వారా సుమారు 40 శాతంపైగా విద్యుత్ ఆదా అవుతుండటం ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యుత్ శాఖలో వివిధ ప్రమాదాలతో విధుల్లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈపీడీసీఎల్ పరిధిలోని సుమారు 20 మందికి సంస్థలో ఉద్యోగం కల్పిస్తు ఉత్తర్వులు అందజేశారు. విద్యుత్ శాఖలో ఉద్యోగులు చనిపోతే వారి కుటుంబాలు ఏళ్ల తరబడి ఉద్యోగం కోసం ఆఫీసుల చుట్టూ తిరగకుండా వీలైనంత తక్కువ రోజుల్లోనే నియామక పత్రాలు అందజేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 13 నెలల్లో సుమారు 180 మందికి నియామక పత్రాలు అందజేసినట్లు స్పష్టం చేశారు. విద్యుత్ శాఖలో విధినిర్వహణలో లైన్ మెన్ లు వంటి కింద స్థాయి సిబ్బంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల్లో మరణించిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 24 గంటలూ నాణ్యమైన గ్రీన్ ఎనర్జీని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 20 లక్షల సోలార్ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గంలోనూ కనీసం 10 వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడిరచారు. సోలార్ కనెక్షన్లను వేగవంతం చేసే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు స్థానిక సోలార్ తయారీదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకంలో భాగంగా... వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి... రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనితో పాటు రాష్ట్రంలోని మూడు లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ కనెక్షన్లను అనుసంధానించే ప్రక్రియ వేగవంతం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ మాట్లాడుతూ ఈ సూపర్ ఈసిబీసి భవనం ఇంధన సామర్థ్య నిర్మాణానికి ప్రతీకగా నిలిచే విధంగా ఉండటమే కాకుండా, ఈసిబీసి ప్రమాణాలను ప్రజలలో, సమాజంలో చైతన్యం కలిగించే ప్రత్యక్ష నమూనాగా పనిచేస్తుందని చెప్పారు. లైన్మెన్ నుండి చీఫ్ ఇంజినీర్ల వరకు శిక్షణ ఇచ్చే విధంగా నిర్మించబడిన ఈ కేంద్రంలో స్కాడా , ఆర్ఎంయూ , ట్రాన్స్ఫార్మర్, మీటర్ టెస్టింగ్ ల్యాబ్‌లతో పాటు కొత్తగా నియమించబడిన ఉద్యోగులకు ఇండక్షన్ శిక్షణ కూడా ఇస్తారని తెలిపారు. ఈ కేంద్రాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిపేలా, ప్రభావవంతంగా ఉపయోగపడేలా ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఆయన తెలిపారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఏపీఈపీడీసిఎల్ పరిధిలోని విశాఖపట్నం జిల్లాలో విద్యుత్ పిల్ఫరేజ్ అత్యల్పంగా ఉందని తెలిపారు. నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ అవసరమని చెప్పారు. ఎంపీ ఎం. శ్రీ భరత్ మాట్లాడుతూ రూఫ్ టాప్ సోలార్ అమలును వేగవంతం చేయాలని కోరుతూ, సూపర్ ఈసిబీసి భవనాన్ని విజయవంతంగా నిర్మించిన ఈపీడీసిఎల్ ను అభినందించారు. ఏపీఈపీడీసిఎల్ సిఎండీ ఇమ్మడి పృథ్వీ తేజ్ మాట్లాడుతూ, సంస్థ విద్యుత్ సరఫరా నష్టాలను 10.1 నుండి 7.5 శాతానికి, పంపిణీ నష్టాలను 6.5 నుండి 5.8 శాతానికి తగ్గించగలిగిందని తెలిపారు. 5.54 లక్షల ఫిర్యాదుల్లో 97 శాతం ఫిర్యాదులను పరిష్కరించామని, సంస్థ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద 220 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల టెండరింగ్ తుది దశలో ఉందని తెలిపారు. విశాఖపట్నంలో పీ ఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటికే 2,000 సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు అమలైనట్లు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ కింద ఫీడర్ సెగ్రిగేషన్, అండర్‌గ్రౌండ్ కేబ్లింగ్ పనులు జరుగుతున్నాయని, ఖరారైన 34 సబ్ స్టేషన్లలో 18 సబ్ స్టేషన్లు ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. జన్ మన్ పథకం కింద గిరిజన తండాలులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ విజయానంద్, సీఎండీ ఫృథ్వీతేజ తదితరులు పెద వాల్తేరు లో ఏర్పాటు చేసిన స్కాడా భవనాన్ని, విశాఖ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ వీ. చిరంజీవిరావు , విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, ఏపీఈపీడీసిఎల్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమిలో కొట్లాట

సభకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రధాని మోడి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోటోలు కనిపించకపోవడంతో జనసేన, బీజేపీ నేతలు ఆగ్రహంతో ఊగిపోయారు. తమ నేతల ఫోటోలు ఎందుకు ముద్రించలేదని పెద్ద ఎత్తున కేకలు వేశారు. టీడీపీ నేతలు మొదటి నుంచి జనసేన ప్రాధాన్యతను తగ్గిస్తున్నారంటూ ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తామంటే ఊరుకునేది లేదంటూ నేతలపై కేకలు వేశారు. సర్ది చెప్పేందుకు అక్కడి నేతలు ప్రయత్నించినా ఏ మాత్రం తగ్గలేదు. స్థానిక టీడీపీ నేతలతో జనసేన, బిజెపి నాయకుల మధ్య వాగ్వాదం ముదిరింది. గిడిజాల హౌసింగ్ మీటింగ్‌లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో కార్యక్రమ వేదిక నుండి జనసేన, బిజెపి నాయకులు తరలిపోయారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్‌తో చర్చించేందుకు ఆనందపురం జనసేన మండల అధ్యక్షులు తమ్మినేని అప్పలరాజు చాలా సేపు నిరీక్షించారు. అయితే ఈ సంఘటనను స్థానిక నేతలు ఏ మాత్రం పట్టించుకోలేదు.

# గ్లోబల్ వేదికపై మెరిసిన గ్రేటర్ విశాఖ

నిర్వహించబడిందని మొత్తం 99 దేశాలకు చెందిన 630 నగరాలు ఈ పోటీలో పాల్గొనగా, వాటిలో 33 దేశాలకు చెందిన 50 నగరాలు మాత్రమే ఫైనలిస్టులుగా ఎంపికయ్యాయి. వీటి జనాభా 8 కోట్ల మందికి పైగా విశాఖపట్నం నగరానికి కమ్యూనిటీ ఆధారిత వాతావరణ భద్రతను బలోపేతం చేసే వినూత్న ఆలోచనకు సీడ్ ఫండిరగ్‌గా 50 వేల డాలర్లు, అలాగే నిపుణుల సహాయం లభించనుందన్నాని వారు తెలిపారు. జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న “ప్రజాముఖి - అర్బన్ లివింగ్ ల్యాబ్ ప్రజల భాగస్వామ్యంతో సృష్టించబడ్డ ఒక మోడల్ గా ఇది వర్షాలు, తుపాన్లు, అధిక ఉష్ణోగ్రతల వంటివి వంటి వాతావరణ ప్రమాదాలను ఎదుర్కొనేలా రూపుదిద్దుకుంటోందన్నారు. స్థానికతపై దృష్టి సారించి, కమ్యూనిటీ ఆధారిత ముప్పు మ్యాపింగ్, తక్షణ డేటా సేకరణ, ముందస్తు హెచ్చరికల వ్యవస్థల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జూలై 2025లో ఆలోచనా బృందం బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ నిర్వహించే ఐడియాస్ క్యాంప్‌లో పాల్గొంటుందని, చివరి దశలోని 25 నగరాలకు ఒక్కొక్కటికి 1 మిలియన్ డాలర్లు గల అవార్డులు జనవరి 2026లో ప్రకటించబడతాయన్నారని తెలిపారు.

### మేయర్ పీల శ్రీనివాసరావు మాట్లాడుతూ:



ఈ గుర్తింపు మా నగరాన్ని వాతావరణ భద్రత కలిగిన, సమవేశత్మక నగరంగా తీర్చిదిద్దేందుకు మా కట్టుబాటును మరింత బలపరుస్తుందని, ప్రజాముఖి - అర్బన్ లివింగ్ ల్యాబ్ ద్వారా మేము ప్రజల భాగస్వామ్యంతో ప్రాణాలు, జీవనోపాధులను రక్షించే పరిష్కారాలను సమిష్టిగా సృష్టించుకుంటున్నామన్నారు. ఇది కేవలం సాంకేతికతపై ఆధారపడినది కాదని, ఇది విశ్వాసం, సహకారం, స్థానిక స్ఫూర్తిపై ఆధారపడినదని, బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ సంస్థకు ఈ అద్భుతమైన అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు.

### జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ:



ఈ కార్యక్రమం వాతావరణ భద్రతకు కేంద్ర బిందువుగా ప్రజలను నిలబెడుతుంది. కమ్యూనిటీతో కలిసి ఆలోచనలను అమలు చేయడం ద్వారా బుద్ధిమంతమైన, స్పందనాత్మక పాలనను నిర్మిస్తున్నామన్నారు. ఈ మోడల్ విశాఖపట్నం మాత్రమే కాకుండా, దేశంలోని ఇతర నగరాలకు మరియు ప్రపంచానికి కూడా ప్రేరణనిస్తుందన్నారు. విశాఖపట్నం యొక్క ఈ ఆలోచన దారిద్ర్యత, సాధ్యత మరియు ఇతర నగరాలకు ప్రేరణనివ్వగల సామర్థ్యం కారణంగా ఎంపిక చేయబడిరదని కమిషనరు తెలిపారు.

# చర్యలు తీసుకోండి

వార్డ్ సచివాలయం పరిధిలోని కార్య దర్శులు, నీటి సరఫరా విభాగం ఇంజినీరింగు అధికారులు, ఉద్యోగులు ఆయా వార్డుల కార్పొరేటర్ల తో సమన్వయం చేసుకుని ప్రజలకు తాగునీరు అందించాలని, అందుకు అందరు జోనల్ కమీషనర్లు ఆయా వార్డుల కార్పొరేటర్లను, ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు తాగు నీరు అందించేలా సమన్వయం తో తక్షణమే తగు విధులు చేపట్టాలని మేయర్ ఆదేశించారు. నీటి సరఫరా విభాగం కార్మికులు సమ్మెలో ఉన్నందున తాగునీటి కొరకు ప్రజలు ఆందోళన చెందవద్దని, జీవీఎంసీ అధికారులు ప్రజలకు త్రాగునీరు అందించే చర్యలు చేపట్టారని ,ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని మేయరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల త్రాగునీరు దృష్ట్యా తాగునీటి విభాగం కార్మికులు సమ్మెను విరమించుకోవాలని, వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని మేయర్ తెలిపారు.




## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



**నర్సీపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో కొయ్యూరు మండలం నడింపాలెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పాంగి వెంకట కృష్ణమూర్తి మృతి చెందారు. నర్సీపట్నం మండలం, లక్ష్మీపురంలో నివాసముంటున్న కృష్ణమూర్తి శుక్రవారం పాఠశాలకు నర్సీపట్నం నుంచి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. గొలుగొండ మండలం లింగంపేట సమీపంలోని రామచంద్రపురం జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్రవాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయం తగలడంతో అక్కడికక్కడే మరణించినట్లు కృష్ణదేవిపేట ఎస్సై వై. తారకేశ్వరరావు తెలిపారు. మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు.

## అంగన్వాడి స్థలం కబ్జా



**సబ్బవరం, జూన్ 27, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో అంగన్వాడి స్కూల్ కి ఐదు సెంట్ల స్థలం ప్రభుత్వం కేటాయించారు. అంగన్వాడి స్కూల్ ఉన్నా సరే రెండు సెంట్లు స్థలం ఖాళీగా ఉండడం చేత ఆ స్థలంలో ఆవులు గేదెలను కట్టుకుని ఆ స్థలాన్ని ఆక్రమించారు. గ్రామస్తులు తాహశిల్దారు, ఎండిఓ , అంగన్వాడి డిపార్ట్మెంట్ ఐసిడిసికి కంప్లైంట్ లు పెట్టిన సరే చూసి చూడనట్లుగా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. అమృతపురం గ్రామస్తులు కొంతమంది కలెక్టర్, జెసి, ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తామని చెప్పడం జరిగింది.

## రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30న జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ పోటీలు



**పరవాడ, జూన్ 27, మేజర్‌న్యూస్:** పరవాడ లో ఈ నెల 30 వ తేదీ న రియా ఫౌండేషన్, పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రియా ఫౌండేష 5వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు రియా ఫౌండేషన్ ఛైర్మెన్ ఎండి రాజు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. నిత్యం పని ఒత్తుళ్లతో సతమాతమవుతున్న విలేకర్లకు ఆటవిడుపుగా ఉంటుందని జర్నలిస్టలలో క్రీడా స్ఫూర్తి నింపడం కోసం టోర్నమెంట్ ను విశాఖ ఫార్మాసిటీ క్రీడామైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో జర్నలిస్ట్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ విజయానికి కృషి చేయాలని కోరారు.


## అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను పూర్తి చేయాలి

### – సీపీఎం నాయకుడు వెంకన్న డిమాండ్



**దేవరాపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** అసంపూర్తిగా నిలిచి పోయిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం చెల్లించవలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. వి. మాడుగుల నియోజకవర్గంలో శంకరం పంచాయతీలో తాడివలస, గోప్పూరు, రాజాంపేట, వెలంపాడు, కోత్తవలస, రావిపాలెం, మామిడిపాలెం గ్రామాలకు అసెంబ్లీ ఎన్నికల ముందు 9. 20 కోట్లుతో నాటి ప్రభుత్వ రోడ్లు బ్రిడ్జిలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి ఎర్త్ వర్క్ లు కోన్ని బ్రిడ్జి పనులు చేసారని తెలిపారు. కాంట్రాక్టుర్లుకు బిల్లులు చెల్లించక పోవడంతో ఏడు గ్రామాలకు చేందిన రోడ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. వాలాబు పంచాయతీలో పూలగరువు, రామాన్నపాలెం, బుచ్చంపాలెం, బోడ్డగుమ్మి, కోనాం, కోడాపల్లి, బొర్రచింత, తుమ్మలపాలెం గ్రామాలకు సుమారుగా 12 కోట్లు రూపాయలతో రోడ్లు మంజూరు చేసి పనులు చేస్తె కేవలం 40 లక్షలు రూపాయలు మంజూరు చేసారని అన్నారు. ఈ పనులు కూడా నిలిపోయాయని తెలిపారు. వీరబద్రిపేటకు 84 లక్షలతో బిటి రోడ్డు మంజూరు అయిన ఎర్త్ వర్క్ చేసి అసంపూర్తిగా రోడ్డు నిలిచి పోయిందని తెలిపారు. నేరెళ్ళపూడి, బోడిగరువు, మదనగరువు గ్రామాలకు 1,90 కోట్లు తో మంజూరు అయిన రోడ్లు అసంపూర్తిగా నిలిచి పోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం వర్ష కాలం రావడంతో గిరిజనులు వృద్ధులు, చిన్న పిల్లలు నిత్యవసర వస్తువులు 104, 108 వంటి వాహనాలు వెళ్ళక పోవడంతో గర్భిని స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యోగా పేరు చేప్పి 340 కోట్లు ఖర్చు చేసి 25వేలమంది గిరిజన విద్యార్థులు చేత ప్రత్యేక యోగా నిర్వహించి వరల్డ్ రీకార్డు సాదించామని చేప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు సమస్యలు విస్మరించడం దుర్మార్గమన్నారు. ఈ పరిస్థితి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఉందన్నారు. 168 కిలోమీటర్ల పొడవున 1,364 రోడ్లు నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని వీటికి రూ. 153 కోట్లు కాంట్రాక్టర్లు ఖర్చు చేసారని తెలిపారు. ఇంత వరకు రూ. 11,50 కోట్లు మాత్రమే చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇంకా రూ. 142 కోట్లు భకాయిలు చేల్లించవలసి ఉందన్నారు. కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తరువాత గత ఏడాది నవంబరు నుంచి పెద్ద ఎత్తున సిమెంట్, తారు రోడ్లు నిర్మాణ పనులు మొదల య్యాయని అన్నారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిదులు కింద 189 కిలో మీటర్ల పొడువు గల 1,734 రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. పల్లె పండుగ పేరుతో ఎమ్మెల్యేలు మంత్రులు ఇష్టానుసారంగా ప్రారంభోత్సవాలు చేసారని తెలిపారు. ఉపాధి హామీ పథకం కాబట్టి బిల్లులు త్వరగా బిల్లులు మంజూరు అవుతాయన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పోటీ పడి మరి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి జిల్లాలో 166 కిలోమీటర్ల పరిధిలో 1,354 రోడ్డు నిర్మాణ పనులు పూర్తియ్యాయని తెలిపారు. వీటికి సంబంధించి రూ. 153 కోట్లు విడుదల చేయాలంటూ ఉపాధి హామీ పథకం వెబ్సైట్లో బిల్లులు అప్లోడ్ చేశారని అన్నారు. మార్చి నెలాఖరునాటికి నిధులు విడుదల అవుతాయని భావించిన కాంట్రాక్టర్లుకు. ఇంతవరకు రూ. 11 కోట్లు మాత్రమే బిల్లుల చెల్లింపులు జరిగాయని అన్నారు. ఇంకా రూ. 142 కోట్లు చెల్లిం పులకు నోచు కోలెదన్నారు. దీంతో మిగిలిన రోడ్ల పనుల్లో కొన్ని ఆగిపోయాయని తెలిపారు మరి కొన్ని పనులు సగం మద్యలో నిలిచి పొయాయని తెలిపారు, కాంట్రాక్టర్లు దగ్గర డబ్బులు లేక పనులు పూర్తి చేసేందుకు ఆసక్తి చూపడం లేదున్నారు. ఈ ప్రభావం మాడుగుల నియోజకవర్గంలో పడిందన్నారు దింతో నియోజకవర్గంలో గిరిజన గ్రామాల్లో రోడ్లు నిలిచి పోయాయని, రాష్ట్రంలో ప్రభుత్వ మారినప్పటినుండి ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు కూలిలకు సైతం సక్రమంగా బిల్లులు రాకపోవడం అన్యాయ మన్నారు అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు ముఖం చాటేస్తు న్నారని అన్నారు. పల్లె పండుగ పేరు చేప్పి రోడ్లు ప్రాంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యేలు మంత్రులు భకాయిలు చేల్లింపులు లకు ప్రభుత్వ పై ఒత్తిడి తేవాలని వెంటనే అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లను పూర్తి చేసి గిరిజనులు కష్టాలు తీర్చాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## లారీని బొలెరో వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి



**కశింకోట, జూన్ 27, మేజర్‌న్యూస్:** బొలెరో వాహనం లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన మండలంలోని జమాదులపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున 1.45 నిమిషాలకు చోటు చేసుకుంది. కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం, టీఎస్ 07యు జి 3405 నెంబర్ గల లారీ, ఏపీ 39యు ఎం 9180 నెంబర్ గల బొలెరో వాహనం ఎలమంచిలి నుండి అనకాపల్లి వైపు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా జంక్షన్ వద్దకు వచ్చేసరికి ముందున్న లారీ అకస్మాత్తుగా ఆగడంతో వెనుక ఉండి వస్తున్న బొలోరో వాహనం లారీని ఢీకొట్టడంతో బొలెరో వాహనం లో ఉన్న కశింకోట మండలం తీడ గ్రామానికి చెందిన పువ్వుల వ్యాపారి కన్నూరు లక్ష్మి (40), కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బొలెరో వాహనం డ్రైవర్ పి.సత్యనారాయణ(25) అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కే. లక్ష్మణరావు, ఎం .మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు లక్ష్మి భర్త కన్నూరు వరహాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కశింకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాద స్థలం వద్ద ట్రాఫిక్ నియంత్రించారు. ఎస్సై కే లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు.

## అక్రమంగా క్వారీ తవ్వకాలు



**సబ్బవరం, జూన్ 27, మేజర్‌సూర్య:** ప్రభుత్వం ఒకపక్క చెట్లను పెంచమని. పర్యావరణాన్ని కాపాడమని. చెబుతూ ఉంటే మనవాళ్లు చెట్లను కొండలను కూడా మింగేస్తూ ఉన్నారు. రాత్రికి రాత్రే వృక్షాలు కనుమరుగు. అయిపోతున్నాయి. కొండలు కూడా కనుమరుగుఅయిపోతూ ఉన్నాయి. మరి వీటిని కాపాడేది ఎవరు. మైనింగ్ డిపార్ట్మెంట్ వారు కొండలను. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చెరువులను కాలువలను మింగేస్తున్న చూసి చూడనట్లు ఊరుకుంటారు. మైనింగ్ డిపార్ట్మెంట్ వారు. కొండలను .పిండి చేస్తున్న. రోజు రోజుకి కొండలు కనుమరుగవుతున్న పట్టించుకోని పాపానే పోరు. ఈ విషయం సబ్బవరం మండలం ప్రజలకు అంతుచిక్కడం లేదు. ప్రతి ఒక్కరూ జెసిబి లు కొనుక్కోవడం. ఎవరు ఎక్కడ ఇల్లు కట్టిన ఎవరు ఎక్కడ లేఅవుట్లు వేసిన వారితో డీల్ కుదుర్చుకొని. రాత్రికి రాత్రే కొండలను తవ్వేస్తున్నారు. మరి వీరిని ఆపేదెవరు. సబ్బవరం మండలం. అసకపల్లి గ్రామానికి చెందిన. సర్వే నెంబర్ 1 లో ఉన్న కొండను జెసిబి ఓనర్స్ అందరూ కలిసి. రోజురోజుకి దాన్ని మింగేస్తూ ఉన్నారు. వెంచర్లు వేసేవారితో బేరాలు కుదుర్చుకొని రాత్రికి రాత్రి జెసిబిలు పదుల సంఖ్యలో లారీలు పెట్టి వెంచర్లకు మట్టి తోలడమే కాకుండా. ఆ మట్టి రాత్రివేళలో పశువులు పాకలు కట్టుకునే వారికి ఇల్లులు కట్టుకున్న వారికి. అధిక రేట్లకు మట్టిని అమ్మే. లక్షలు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతిరోజు రాత్రి పూట జెసిబి లతో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఏ అధికారి వస్తారులే అని జెసిబి లు కొన్ని లారీలతో మట్టినితరలించి ప్రభుత్వ భూమిలో నుంచి పక్కనే వెంచర్కు దారి వేయడం జరిగింది.

## చినుకు పడితే ఆ పాఠశాలకు చిక్కులే

### పై కప్పు పెచ్చులుడుతున్న రాయుడుపేట పాఠశాల భవనం





**పూసపాటిరేగ, జూన్ 27, మేజర్ న్యూస్:** మండలంలోని మారుమూల గ్రామమైన రాయుడుపేట పాఠశాలకు వసతుల సమస్య వేదనాభరితంగా మారాయి. గ్రామంలో పాఠశాలకు రెండు భవంతులు ఉండగా, రెండు బలవంతల మధ్య 500 మీటర్లు దూరంలో ఉండడంతో ఒకే పాఠశాల భవంతుని ఉపాధ్యాయులు వినియోగిస్తున్నారు. గ్రామం ప్రధాన వీధిలో ఉన్న భవంతుని వినియోగించడం వలన ఆ భవంతి పై కప్పు పిచ్చులు ఊడిపడడంతో విద్యార్థులు బెంబేలెత్తిపోతున్నారు. నిష్ణాతులైన ఇద్దరు ఉపాధ్యాయులు విధుల్లో ఉండటం వారు నాణ్యమైన విద్యను అందిస్తామని గ్రామంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించడంతో గ్రామాల్లో ఉన్న వారంతా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే 33 మంది పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో పాఠశాల భవంతికి పైకప్పు పెచ్చులు ఊడుపడుతుండడంతో విద్యార్థులు వెతుకు పితుకుమంటూ చదువులను వెల్లదీస్తున్నారు. మరో భవంతికి విద్యార్థులను తరలిద్దామంటే 500 మీటర్ల దూరంలో ఉండటమే కాకుండా ఆ భవంతికి వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో పాటు భవంతి ఎదురుగా మురుగు కాలువ దర్శనం ఇవ్వడంతో ఆ భవంతుకి విద్యార్థులను పంపించేందుకు ఉపాధ్యాయులు వెనుకంజ వేస్తున్నారు. ఈ పాఠశాల భవంతులకు గతంలో నాడు నేడు కింద పేజ్ 1,2 కు ఎటువంటి నిధులు రాకపోవడంతో కనీసం మరమతులకు కూడా నోచుకోలేదు. వంటషెడ్ కూడా పూర్తిగా మరమ్మత్తులు గురి కావడంతో వంటల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతుందని మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పాఠశాల బలవంతులకు మరమ్మత్తుల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి జూన్ 27: మేజర్ న్యూస్:** బొబ్బిలి కోటలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు మరియు బొబ్బిలి పట్టణానికి సంబంధించిన నాయకులు మరియు పౌరులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గొల్లపల్లి విఆర్వో సింహాచలం కుమారుడు నానో టెక్నాలజీ ఇంజనీరింగ్ లో రాష్ట్ర స్థాయిలో 9వ స్థానం సాధించాడని తెలిసి, అతనిని కోటకు పిలిచి అభినందించి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మల్లమ్మపేటలో(23వ వార్డు, 24వ వార్డు) సుమారు 32లక్షల రూపాయలతో రెండు శ్మశానవాటికలు, ఎస్సీ కాలనీలో మరియు మెయిన్ రోడ్డులో కాలువలు అభివృద్ధి చేసినందుకు, వార్డు ఇంచార్జ్ లు శ్రీ పోల వెంకటరమణ, శ్రీ పోల జనార్దన్ రావు మరియు గ్రామ పెద్దలు వచ్చి ఎమ్మెల్యే బేబినాయన కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, స్మశానంలో నీటికి ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే కి తెలుపగా, తన సొంత నిధులతో అతి త్వరలో బోరును తీయిస్తానని మాట ఇచ్చారు.




## ఎన్నికల హామీలను విస్మరించి డైవర్షన్ పాలిటిక్స్



**నెల్లిమర్ల, జూన్ 27, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలను విస్మరించి కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని నెల్లిమర్ల వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ చెప్పారు. నెల్లి మర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు దృష్టిని తమ వైఫల్యాలు నుంచి మళ్లించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని చెప్పారు. సూపరు సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలు దృష్టిని మరల్చుడానికి ప్రయత్నిస్తోన్నారని తెలిపారు. తిరుపతి లడ్డూ కల్తీ అయ్యిందని ఒకసారి, మరోసారి రెడ్ బుక్ రాజ్యాంగంతో అక్రమ అరెస్టులు, నేడు జగన్మోహన్ రెడ్డి కారు ప్రమాదంలో వ్యక్తి మరణించారని ఫేక్ వీడియో సృష్టించి ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని చెప్పారు. 50 సంవత్సరాలు దాటిన బిసి మహిళలకు పింఛను, నిరుద్యోగభృతి, మహిళలకు ఫ్రీబస్ తదితర హామీలను అటకెక్కించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పారు. త్వరలో వైసిపి నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడతామని చెప్పారు.

## గ్రామసభను బహిష్కరించిన గదబ వలస గిరిజనులు



**బాడంగి, జూన్ 27 (మేజర్ న్యూస్):** బాడంగి మండలంలోని పినపింకీ గ్రామ పంచాయతీ పరిధిలోని గదబ వలస గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ధర్తి ఆబ్ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక గిరిజనులు బహిష్కరించారు. ఈ గ్రామ సభను ఈఓపి అండ్ ఆర్డిఓ పి. దేవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా, గ్రామస్తులు ఒక్కరుగానూ హాజరు కాలేదు. వారంతా సిపిఎం పార్టీ బాడంగి మండల కార్యదర్శి ఏ. సురేష్ నేతృత్వంలో ఏకమై తమ నిరసనను వ్యక్తపరిచారు. విద్యుత్తు సమస్య వలన గత వారం రోజులుగా గ్రామానికి త్రాగునీరు సరఫరా నిలిచిపోవడంతో రోజువారీ జీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఒక వ్యవసాయ కార్మికుడు ట్రాక్టర్‌తో విద్యుత్ మెయిన్ లైన్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కారణంగా పినపింకీ, గదబ వలస గ్రామాలలో త్రాగునీరు సప్లై కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గ్రామ సభ నిర్వహిస్తుందంటే అది వ్యంగ్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు లేని పరిస్థితిలో గ్రామాభివృద్ధి సమావేశం అవసరమా? అని ప్రశ్నించారు. గ్రామస్థులు గ్రామానికి తక్షణమే త్రాగునీరు సదుపాయం కల్పించాలి. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను గిరిజనులకు కేటాయించాలి. బర్రెల్ గ్రౌండ్‌కు సులభంగా చేరుకునేలా రహదారి నిర్మించాలి. పాలకులు గ్రామస్తుల గోడును గమనించి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మౌలిక అవసరాలను తీర్చిన తర్వాతే ఇప్పటిలా కాకుండా పూర్తిస్థాయి అధికారులతో హాజరై గ్రామ సభ నిర్వహించాలని వారు స్పష్టం చేసారు

## మోడల్ స్కూల్లో నాయకులకు సీట్లు షురూ.!




- **సాధారణ అడ్మిషన్లు క్లోజ్. రాజకీయ అడ్మిషన్లు షురూ.!**
- **సీట్లు భర్తీ అవకతవకలపై ఆర్టీఐ, అవసరంమైతే, లోకాయుక్తకు.!**
- **దోషులను శిక్షించే వరకూ పోరాటం ఆగదన్న భాదితులు.!**

**మెరకముడిదాం, జూన్ 27, మేజర్ న్యూస్:** గర్భాం మోడల్ స్కూల్లో దాదాపు సాదారణ అడ్మిషన్లు పూర్తయిన నేపథ్యంలో రాజకీయ నాయకుల కోటా కింద సీట్లు భర్తీకి గ్రీన్ సిగ్నల్ వచ్చేసినట్లు విశ్వశనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. ఎవరు ఎన్ని రాతలు, ఎన్ని వార్తలు రాసుకుంటే మీకేమీ కాదు. మేమున్నాం. మా సీట్లు మాకిచ్చేయండి అన్న కాన్సెప్ట్ తోనే నాయకులు ఉన్నట్లు సమాచారం. ప్రతీ ఏటా రాజకీయ కోటా కింద వచ్చే సీట్లు భర్తీ లాగే , ఈ ఏడాది కూడా అదే తరహాలో రాజకీయ నాయకులు ముందుగా తయారు చేసిన జాబితా ను ఫైనల్ చేసి సీట్లు భర్తీ కి పంపినట్లు బోగట్టా! సీట్లు భర్తీ విషయం లో మోడల్ స్కూల్ లో జరిగిన అవకతవకల పై ఇప్పటికే ప్రిన్సిపాల్ డి వి ఎస్ అరుణ అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో మండలం లో విద్యార్థులు తల్లి, దండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సీట్లు భర్తీలో జరిగిన అవకతవకలపై ఇప్పటికే మరింత సమాచారాన్ని తెలుసుకొనేందుకు కొందరు సమాచార హక్కు చట్టం క్రింద ఆర్టీఐ ని అప్లై చేసారు. ఇంకోపక్క మోడల్ స్కూల్ లో "రూల్ ఆఫ్ రిజర్వేషన్" పాటించకుండా, సీట్లు పంపిణీలో జరిగిన అవకతవకలలో కొన్ని వెలుగు చూడగా మరికొన్ని గోప్యంగా ఉంచారు. తప్పుడుగా ఇచ్చిన సీట్లు భాగోతం బయట పడకుండా ప్రిన్స్ పాల్ జాగ్రత్త పడ్డారు. రాజకీయ నాయకులు అండతోనే ప్రిన్సిపాల్ సీట్లు పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది." రాజకీయ నాయకులు అండ ప్రిన్సిపాల్ కు ఉన్నంత కాలం ఎన్ని పత్రికలు ఘోసించినా, ఎన్ని రాతలు రాసినా విద్యార్థుల తలరాతలు మాత్రం మారవని తేలిపోయింది." ప్రిన్స్ పాల్ మీద ఆదారాలుతో కళ్ళకు కట్టినట్టు పత్రికల్లో రాసినా రికమండేషన్ ముందు దిగదుడుపే నని తేలిపోయింది. ఈ పరిణామాలతో సహనం నశించిన కొందరు ఎలాగైనా నిజాలు బయట పడాలని, సమాజంలో కుళ్ళును బయటపెట్టాలని అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు. ప్రిన్స్ పాల్ చేసిన సీట్ల కేటాయింపు పై జరిగిన అవకతవకలపై ప్రాత్యక్ష పోరాటం చేయుటకు సిద్ధమైనారు. ఆ కోణం లోనే ముల్లును, ముల్లుతోనే కాన్సెప్ట్ తో సీట్లు భర్తీ లో జరిగిన అవకతవకలపై ముందుగా ఆర్టీఐ అప్లై చేసి, దానికి ప్రిన్స్ పాల్ సమాధానం ఇవ్వక పోతే, ఆర్టీఐ అప్పీలుకు, అవసరం అయితే లోకాయుక్త,లో ఫిర్యాదు చేయుటకు కూడా వెనుకాడబోమని కొందరు ముక్త కంఠంతో చెబుతున్నారు.

## రెవెన్యూ గ్రామాలపై వీఆర్వోలు పట్టు సాధించాలి



**పూసపాటిరేగ, జూన్ 27, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రెవిన్యూ గ్రామాలపై వీఆర్వోలు పట్టు సాధించాలని ఇన్చార్జి తాసిల్దార్ బోను సంజీవ్ కుమార్ అన్నారు. ఇంచార్జ్ తాసిల్దార్ గా సంజీవ్ కుమార్ బాధ్యతలు స్వీకరించాక తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహసిల్దార్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు వీఆర్వోలు పరిష్కరించాలని అన్నారు. పాలనలో పారదర్శకంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వీఆర్వోలకు దిశా నిర్దేశం చేశారు. భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు గాని, సహ చట్టానికి సంబంధించిన ఫిర్యాదులు గాని పెండింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత విఆర్వోలదేనని ఈ సందర్భంగా ఇన్చార్జ్ తహసీల్దార్ సంజీవ్ కుమార్ స్పష్టం చేశారు. వన్ బి ల తో పాటు క్యాస్ట్ ఇన్కమ్ ల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఈ సందర్భంగా జీవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ ఐ మాధురి, మండల సర్వేయర్ గణపతి తదితరులు పాల్గొన్నారు.




## ఏడాది ప్రభుత్వ పాలనపై మంత్రి అచ్చెన్న ఆరా

- సామాన్యుడి మనోభావాన్ని తెలుసుకున్న మంత్రి అచ్చెన్న
- టీ దుకాణ యజమానితో ముచ్చటించిన అచ్చెన్న



**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** సామాన్యుడి మనోభావాలు తెలుసుకోవాలన్న ఆలోచనతో మన్యం జిల్లా పార్వతీపురం పర్యటన సందర్భంగా గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తిరుగు ప్రయాణంలో ఆమదాలవలస నియోజకవర్గం బూర్జమండలం, మదనాపురం కూడలి వద్ద టీ దుకాణంలో సామాన్యులతో మాట్లాడారు. మంత్రి హెూదాను మరిచి సామాన్య వినియోగ దారుడిగా టీ దుకాణం వద్ద కూర్చున్న మంత్రి అచ్చెన్న టీదుకాణం వద్ద టీ తాగుతూ యజమానితో మాటా మంతి కలిపారు. ఆయన జీవన విదానాన్ని అడిగి తెలుసుకున్న అచ్చెన్న కు అతని మనోభావాన్ని కూడా తెలుసుకోవాలన్న ఆలోచన మనసులో మెదిలింది. దీనితో మాటా మంతి కొనసాగిస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అందిస్తున్న సంక్షేమం అభివృద్ధిపై మంత్రి ఆరా తీశారు. టీ దుకాణం యజమాని ఏడాది పాలనపై తన మనోగతాన్ని తెలుపుతూ కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తపరిచాడు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**నరసన్నపేట, జూన్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆర్ అండ్ బి అతిథిగృహంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. పర్యావరణహితం కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడంలో భాగస్వాములు కావాలని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రతి నెల లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో ప్రారంభించామని, లక్ష్యాన్ని చేరుకునేందుకు అటవీ శాఖ అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలకు మొక్కలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలను బాధ్యతాయుతంగా పెంచాలని, వాటి సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని రామ్మోహన్ సూచించారు. ఆర్ అండ్ బి అతిథి గృహ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాడుబడిన భవనాలను తొలగించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పార్కులా ఆర్ అండ్ బి అతిథి గృహ ప్రాంగణానికి తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులకు జిల్లా అధికారులకు మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పున్కర్, నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, తెలుగుదేశం పార్టీ నాయకులు, అటవీ శాఖ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అన్ని విధాల ఆదుకుంటాం..

## కేంద్ర శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** దివ్యాంగులనును అన్ని విధాల ఆదుకుంటామని, వారిలో వున్న ఆత్మ విశ్వాసానికి సాల్యూట్ చేస్తున్నాని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక సన్ రైజ్ హెూటల్ లో ఎయిర్ పోర్ట్ అథారిటి అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక భాధ్యత కింద చేపట్టిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, రూ. 3.20 కోట్లతో 43 రకాలకు చెందినా 1230 పరికరాలను 800 మంది దివ్యాన్గులకు పంపిణీ చేస్తున్నామన్నారు. వారికి ఇబ్బంది లేకుండా జిల్లాలోని మూడు డివిజన్లలో పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. ఎయిర్ పోర్ట్ అథారిటి అఫ్ ఇండియా ఆధ్వర్యంలో సామాజిక భాధ్యత లో భాగంగా అలీంకో సంస్థ సహకారంతో వివిధ రకాల కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులకు ఒక కమిట్‌మెంట్ మొట్టమొదటి రోజు నుంచి ఈ ప్రభుత్వం అందిస్తూ ఉందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, 2000 ఉన్నటువంటి పెన్షన్‌ను 6000కు ముఖ్యమంత్రి గారు చంద్రబాబు గారు పెంచడం జరిగిందని గుర్తు చేసారు. ప్రత్యేకంగా వాట్సాప్ గవర్నెన్స్ కూడా చూసుకుంటే, దివ్యాంగుల లాంటి వ్యక్తులకు ఇంటికే సర్టిఫికెట్లు, వారి చేతిలోనే సర్టిఫికెట్లు కానీ, గవర్నమెంట్ సర్వీసెస్ అన్నీ వచ్చే విధంగా వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రభుత్వం ద్వారా అందుబాటులోకి వచ్చిందన్నారు. అలాగే నాకు కూడా ఎప్పుడు దివ్యాంగులకు ఏదో ఒక కార్యక్రమం చేయాలన్న తపనతో, గతంలో అనేక సందర్భాల్లో టెస్టింగ్ క్యాంప్స్ పెట్టి, ఈ దివ్యాంగులకు ఏ రకమైనటువంటి పరికరాలు కావాలో, అది హియరింగ్ ఎక్విప్‌మెంట్ కావచ్చు, వాకింగ్ ఎయిడ్స్ కావచ్చు, క్రచెస్ కావచ్చు, లేకపోతే వీల్ చైర్స్ కావచ్చు, లేకపోతే ట్రైసైకిల్స్ కావచ్చు, ఇలా అనేక రకాలైనటువంటి యంత్రాలు వాళ్ళందరికీ అవసరమైనటువంటివి ఉన్న0దున జనవరిలో ఒక ప్రత్యేకంగా మన శ్రీకాకుళం జిల్లా లోని ఎనిమిది నియోజక వర్గాలలో ఐడెంటిఫికేషన్ క్యాంపులు పెట్టడం జరిగిందని, ఆ క్యాంపులా ద్వారా గుర్తించిన 1283 పరికరాలకు గాను 802 మందికి లబ్ధి చేకూర్చే విధంగా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఫండ్ తీసుకొని వచ్చి, 3 కోట్ల 20 లక్షల రూపాయలు ప్రత్యేకంగా దివ్యాంగుల కోసం, వాళ్ళ ఎక్విప్‌మెంట్ కోసం ఈరోజు ఖర్చు పెట్టి, ఆ పరికరాల పంపిణీని శ్రీకాకుళంలో చేపట్టామని, వాళ్ళ ముఖాల్లో ఆనందం చూశామని చెప్పారు. కొంతమంది 10, 15 సంవత్సరాల నుంచి ఇటువంటి ఎక్విప్‌మెంట్ లేక, వాళ్లు రోజు దినచర్య కార్యక్రమాలలో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని, ఒక టార్గెటెడ్ అప్రోచ్ కింద గతంలో రెండుసార్లు ప్రోగ్రాం చేయాలని సొంతగా ఎంపి నిధులు ఖర్చు పెట్టడం, కేంద్రం నుంచి నిధులు తీసుకొని వచ్చి రెండుసార్లు ప్రోగ్రాం చేశామని గుర్తు చేసారు. అయినా కొంతమంది వచ్చి ఎలిజిబుల్‌గా ఉన్నా మాకు రాలేదు అని అంటే, మూడోసారి పంపిణీ చేపట్టామని వివరించారు. దేశంలో ఏ నియోజకవర్గంలో కూడా మూడుసార్లు కలింకో ద్వారా ఇటువంటి ప్రోగ్రాం జరగలేదన్నారు. సుమారు 6 కోట్ల రూపాయల ఇటువంటి ప్రోగ్రామ్స్ కు ఖర్చు పెట్టి, ఎన్నో రకాలైనటువంటి బ్యాటరీ ట్రైసైకిల్స్ ఇచ్చినప్పటికీ, వాటి అవసరం మన వికలాంగుల చాలా వరకు ఉందన్నారు. సుమారు 353 బ్యాటరీ ట్రైసైకిల్స్ ఈరోజు పంపిణీ చేయగలిగామని, భవిష్యత్తులో కూడా మరో కార్యక్రమం నిర్వహించి , సాచురేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్టివిటీ చేసినందుకు చైర్మన్ విపిన్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దానితో పాటు 90 లక్షల రూపాయలు మరొక, ఇండియా టర్న్స్ పింక్ అనే ఇచ్చి, ఆనంద్ కుమార్ ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దేశ0లో నెంబర్ వన్ గా బ్రెస్ట్ క్యాన్సర్ మీద రూరల్ ఏరియాస్ లో కూడా అవగాహన కల్పించి, మహిళలు ఎప్పుడకప్పుడు టెస్ట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాని నుంచి బయట పడే విధంగా 10 గ్రామాల్లో 10 ప్రాంతాలలో క్యాంపులు పెట్టి పది వేల మందికి స్క్రీనింగ్ చేయబోతున్నామని చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలకు నాలుగు కోట్ల రూపాయలతో ఈ యొక్క ప్రోగ్రాంని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు వాళ్ళ యాక్టివిటీ నుంచి సహకరించారని తెలిపారు. వికలాంగులు రెగ్యులర్ గ్రీవెన్స్ కి వెళ్ళినప్పుడు వాళ్ళకి అనేక ఇబ్బందులు వస్తున్నాయని, ఎక్కువ మంది ఉండడం, వీళ్ళు వాళ్ళతో పాటు పోటీ పడి అధికారులను కలవలేకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని గుర్తించి వారికోసం ప్రతి మూడవ శుక్రవారం వికలాంగుల కోసం స్వాభిమాన్ పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ మన మన జిల్లాలో చేస్తున్నామని, తొమ్మిది నెలలుగా ఇది సక్సెస్ ఫుల్ గా జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి వికలాంగుల పట్ల, సమాజంలో వెనుకబడినటువంటి వర్గాల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందో చూడడానికి ఈ కార్యక్రమం టి నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, దివ్యాంగులు వారికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి కోసం గ్రీవెన్స్ కేంద్రననికి ర్యాంపు వేయించడం జరిగిందని, పలు చోట్ల కూడా ర్యాంపులు వేయించడం జరిగిందని వివరించారు. వారికి 80 శాతం వికాలన్గాత్వం ఉన్న వారికి బేటరీ ట్రైసైకిల్స్ అందజేయటం జరిగిందని, ఇప్పుడు 60% నుండి 80% వికలా0గత్వం ఉన్నవారికి ఇస్తున్నామని, భవిష్యత్తులో 40 నుండి 60 శాతం వికలాంగులకు కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఎంపి గా ఉన్నప్పుడు కూడా ఎంపి నిదులనుండి, ఆలింకో సంస్థ నుండి దివ్యాంగులకు పరికరాలు అందజేసారని, ఈ ఏడాదిలో మూడోసారి ఇక్కడ పరికరాల పంపిణీ చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. జిల్లాలోని వికలాంగులు ఇబ్బంది పడకూడదనే సత్సంకల్పం తో మంత్రి చేపట్టిన కార్యక్రమం ప్రజాధరణ పొందిందన్నారు. ముఖ్యంగా దివ్యాంగు లలో మానసిక స్థైర్యాన్ని కల్పించడం మంత్రివర్యులకే సాధ్యమన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి మాట్లాడుతూ, దివ్యాన్గులు ఈ లోకంలో ఎందుకు బతుకుతున్నామన్న భాద నుండి వారిని దూరం చేయడానికి, వారి జీవనోపాధికి, వారిలో విశ్వాసం పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. వారికి అందించిన ట్రై సైకిల్స్ వినియోగించుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌర విమానయాన సంస్థ చైర్మన్ విపిన్ కుమార్, హెచ్ ఆర్ మెంబర్ హెచ్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, ఇండియా టర్న్స్ పింక్ సంస్థ ఫౌండర్ ఆనంద్ కుమార్, డిసిఎ0ఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, డిసిసిబి చైర్మన్ ఎస్. సూర్యం, వంశధార చైర్మన్ అరవింద్, రిటైర్డ్ ఆర్డిఓ పిఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం..



**ఆమదాలవలస, జూన్ 27, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత,కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, బోయిన సునీత, సిమ్మ మాధవి, నాగళ్ళ మురళీధర్,కూన ఆంజనేయులు, అన్నెపు భాస్కరరావు, పీవీకే రాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పూర్తికాని కల్వర్ట్‌తో వన్‌టౌన్ వాసులు అవస్థలు..



- వ్యాపారాలు పడిపోయాయంటూ వ్యాపారులు గగ్గోలు..
- ఘోషా ఆసుపత్రికి వచ్చే రోగులకు అటంకం..
- కనక మహాలక్ష్మీ అమ్మవారి భక్తులకు ఇబ్బందులు
- కార్పొరేటర్‌కు పిర్యాదు చేసిన స్థానికులు
- కమిషనర్, మేయర్ మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కార్పొరేటర్ గోడి విజయలక్ష్మినర్సింహాచారి హామీ

**విశాఖపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** విశాఖపాతనగరం కొత్తరోడ్డు వద్ద పూర్తికాని కల్వెట్‌తో వన్‌టౌన్ వాసులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. గత ఆరు నెలలుగా నత్తనడకన సాగుతున్న కల్వట్ నిర్మాణం కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను స్థానిక 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నర్సింహాచారి దృష్టికి ప్రజలు తీసుకువెళ్లారు. దీంతో కార్పొరేటర్‌తోపాటు, విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారత కమిటీ తెలుగుదేశం పార్టీ కన్వినర్, టీడీపీ వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి కల్వెట్ పనులను పరిశీలించారు. అయితే గత కొన్ని రోజులుగా పని నిలిపివేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై నగర మేయర్, గత ఇన్‌చార్జి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని అయినప్పటికీ పనుల్లో ఇంతజాప్యం ఏమిటంటూ కార్పొరేటర్ అసహనం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్‌కు పోన్‌చేసి మాట్లాడారు. అనంతరం వార్డు కార్పొనరేటర్ గోడి విజయలక్ష్మి, నర్సింహచారి తమ కార్యాలయంలో ఈ అంశంపై విలేకరులతో మాట్లాడారు. . ఈ ఏడాది పిబ్రవరిలో కల్వెట్ పనులు ప్రారంభించినట్టు చెప్పారు. అయితే రహదారిని త్రవ్వేసి నెలలు కొద్ది ఉంచడంపై అప్పటి జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ దృష్ఠికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. గత నెల 38వ వార్డు పర్యటనకు వచ్చిన నగర మేయర్ పిలా శ్రీనివాసరావుకు కూడా కల్వెట్ చూపించి.., నిర్మాణంలో జాప్యం కారణంగా వస్తున్న ప్రజా ఇబ్బందులను వివరించినట్టు చెప్పారు. దీనిపై స్పందించిన మేయర్ అధికారులకు ఫోన్ చేసి పనులు వెంటనే పూర్తి చేయాలని అదేశాలు కూడా జారీ చేశారని చెప్పారు. దీంతో కల్వెట్ కొంత నిర్మాణం చేసి, మళ్ళీ పాత పద్దతిలోనే పనులకు నిలిపివేశారన్నారు. కల్వెట్ నిర్మాణంలో జాప్యం కారణంగా కురుపాం మార్కెట్‌లో పసిడి దుఖానదారులకు, స్థానిక స్వర్ణకారులకు, పలు వ్యాపారాలు చేసే వ్యాపారులకు వ్యాపారాలు పడిపోయాయన్నారు. అంతేకాకుండా బస్సులు ఈ రహదారిలో రాకపోవడంతో ఉత్తరాంధ్రలోనే అతి పెద్ద ప్రభుత్వ ప్రసూతి అసుపత్రి అయినటువంటి ఘోషా ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి మూసివేయడంతో పంజా జంక్షన్ మీదుగా ఘోషా ఆసుపత్రికి వెళ్ళే అంబులెన్స్‌లు ట్రాపిక్‌లో ఇరుకుంటున్నాయన్నారు. అలాగే సుదూర ప్రాంతాల నుంచి కనక మహాలక్ష్మీ ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ విషయాలను మరోమారు స్వయంగా జీవీఎంసీ కమిషనర్, మేయర్ దృష్టికి తీసకువెళ్ళి సత్వరమే పనులు పూర్తిచేసి కొత్తరోడ్డు నుంచి పాత పోస్టాపీస్ రోడ్డు పున:రుద్దరించడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, నర్సింహాచారి తెలిపారు.

## సుజనా చౌదరిని కలిసిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 27, మేజర్‌న్యూస్:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణను విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మే నెలలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి వైద్యుల సూచనలు మేరకు విశ్రాంతి తీసుకున్నారు. తిరిగి కోలుకున్న ఆయన విజయవాడ రావడంతో తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విష్ణుకుమార్ రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి పలు అంశాలపై ఇరువురు చర్చించారు...

## గిడిజాల హౌసింగ్ కాలనీని సందర్శించిన మంత్రి, ఎమ్మెల్యే



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** గిడిజాలలోని ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టును మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయడంతో పాటు, హౌసింగ్ కాలనీలో నిర్దేశించిన గడువులోగా విద్యుత్.. మంచినీరు.. రోడ్లు.. డ్రెయిన్లు.. వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా కాంట్రాక్టర్ తో మాట్లాడి ఒప్పించాలని అధికారులను ఆదేశించారు. గిడిజాల హౌసింగ్ ప్రాజెక్టులో పట్టాలివ్వకుండా మిగిలిన భూమిని మళ్లీ లే అవుట్ వేసి.. అర్హులైన వారికి కొత్త నిబంధనల ప్రకారం 2 సెంట్ల స్థలాన్ని ఇస్తామని చెప్పారు. 2014 – 2019 మధ్యలో టీడీపీ హయంలోనే రాష్ట్రంలో 20 లక్షల హౌసింగ్ ను కేంద్రం మంజూరు చేసిందని, వైసీపీ ప్రభుత్వ తప్పిదాల వల్ల సకాలంలో నిర్మాణాలు పూర్తి కాలేదని ఆరోపించారు. 10 ఏళ్ల క్రితం ఒక్కో యూనిట్ కు రూ. 2.50 లక్షలు కేటాయించగా.. వైసీపీ ప్రభుత్వం ఆ మొత్తంలో రూ.30 వేల రాష్ట్రం వాటాను కోత పెట్టిందని విమర్శించారు. మంచినీటి సరఫరా కోసం ఉద్దేశించిన జల్ జీవన్ మెషీన్ లో రాష్ట్రం వాటాను కేటాయించని కారణంగా రూ.25 వేల కోట్ల కేంద్రం నిధులు మురిగిపోయాయని వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనందపురం మండలంలోని తంగుడుబిల్లి, గిడిజాల కాలనీల్లో 15 వేల హౌసింగ్ నిర్మాణం జరుగుతుందని, ఈ కాలనీల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానికంగా ఉంటున్న ప్రజలకు ఈ హౌసింగ్ కాలనీలలో ఖాళీ ప్లాట్లను కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా దానికి మంత్రి అంగీకరించారని పేర్కొన్నారు. అర్హత గల ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఆనందపురం నాయకులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, బి.ఆర్.బి. నాయుడు, తాట్రాజు అప్పారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి, ఎమ్మెల్యేలు కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.

## 29 నుంచి శ్రీ పైడిమాంబ అమ్మవారి ఉత్సవాలు



**ఆరిలోవ, జూన్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13 వ వార్డు దీ నదయాళపురం కొలువై ఉన్న గ్రామదేవతగా శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవములు గౌతమి సేవా సంఘం యల్లమిల్లి సురేష్, కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా ఈనెల 29 నుంచి వచ్చేనెల 1 తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న మంగళవారం చాటింపు,29న ఆదివారం తోలేళ్ళ పండుగ,ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ,పాలు,పంచామృత, సుగంధ ద్రవ్యఅభిషేకం, వస్త్రాలంకరణ, విశేష ఆభరణాలంకరణ జరుగును.ఉదయం 8 గంటలకు అఖండదీపారాధన, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనమ్, మండపారాధన, కలశ స్థాపన, అష్టోత్తర శతనామార్చన, నీరాజన మంత్రపుష్ప 30న సోమవారం అభిషేక, కుంకుమార్చనలు, 1 న మంగళవారం అమ్మవారి వండుగ రోజు ఉదయం 5 గంటలకు వంచామృత అభిషేకములు, పాలు, పెరుగు సుగంధ ద్రవ్యములతో అభిషేకం, 7 గంటల నుండి విశేష కుంకుమార్చనలు, ఈ మూడు రోజులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ విశేషపూజలు ఘటాల ఊరేగింపు ఆలయ ప్రధాన అర్చకులు బొంత నాగ రాజేంద్ర ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఇళ్ల నిర్మాణాల కోసం రూ.3,200 కోట్ల అదనపు సాయం

### రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** పేదలకు కేటాయించిన ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,200 కోట్ల అదనపు ఆర్థిక సాయాన్ని అందించిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి వివిధ అంశాలపై స్పష్టత ఇచ్చారు. గతంలో ఇళ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించారని, ఇప్పుడా పరిస్థితి రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిస్తున్నామని చెప్పారు. విశాఖపట్టణం జిల్లాలో రెండు చోట్ల లేఅవుట్లను పరిశీలించామని, క్షేత్రస్థాయి పరిస్థితులపై అధికారులు, లబ్ధిదారులతో మాట్లాడామన్నారు. పదేళ్ల క్రితం చంద్రబాబు హయాంలో పేదల ఇళ్ల కోసం రూ.2,50,000 కేటాయించామని, గత ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను రూ.30 వేలు మళ్లించి.. ఏదో చేసినట్లు గొప్పలు చెప్పిందని విమర్శించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 1.89 లక్షల ఇళ్లను మంజూరు చేశామని అందులో 43వేలు ఇప్పటి వరకు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని వివరించారు. గతంలో రాష్ట్ర వాటా సరిగ్గా ఇవ్వకపోవటం వల్ల నిర్మాణాల్లో పురోగతి మందగించిందని అన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో రూ.3,200 కోట్ల అదనపు సాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50 వేలు, ఎస్టీ వారికి రూ.75 వేలు, గిరిజన ప్రాంతాల్లో ఉండే ఎస్టీ వారికి రూ.1 లక్ష అదనపు సాయం అందిస్తున్న విషయాన్ని మంత్రి ఉద్ఘాటించారు. పీఎంఏవై 1.0 లో జరిగిన లోపాలను సరిదిద్దుతామని, మిగులు భూమిని లెక్కించి.. రీ లేఅవుట్ వేయించి 2.0లో సెంటు కంటే ఎక్కువ స్థలం ఇస్తామని, మరింత సాయం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామీణంలో మూడు సెంట్లు, పట్టణ పరిధిలో రెండు సెంట్లు స్థలాలు ఇస్తామని వెల్లడించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని, విద్యుత్, తాగునీటి సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. పనులను మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయిన గుత్తేదార్లకు నోటీసులు జారీ చేస్తామని, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని చెప్పారు. టిడ్కో ఇళ్లకు సంబంధించిన సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఆయనతో పాటు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ బత్తుల తాతయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో జగన్నాథ స్వామి రథయాత్ర



**ఆరిలోవ, జూన్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డు ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో నూకాలమ్మ అమ్మవారి ఆలయం పక్కన తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో నూతనంగా జగన్నాథ స్వామి ఆలయం నిర్మించారు. శుక్రవారం రథయాత్ర సందర్భంగా ఆలయం నుండి జగన్నాథ స్వామి రథయాత్ర ఆరిలోవ కాలనీ, దుర్గా బజార్, సిద్ధార్థ నగర్, శివాజీ నగర్ కనకమహాలక్ష్మి నగర్ మీదుగా ఉత్సవ విగ్రహాలతో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు, కార్యదర్శి యల్లమిల్లి సురేష్, వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తూరకపూడి బాలస్వామి, వార్డు కమిటీ సభ్యులు , ఆలయ కమిటీ సభ్యులు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 17 వినతులు



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 17 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 17 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 04, 5వ జోన్ కు 05, 6వ జోన్ కు 01, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 05 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## జగన్నాథస్వామి రథయాత్రలో పాల్గొన్న మేయర్ పీలా



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్ న్యూస్:** శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విశాఖపట్నం టౌన్ కొత్త రోడ్డు వద్దకొలువైన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ ధర్మాదాయ దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి టి. రాజగోపాల్ రెడ్డి మేయర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడమాస శుక్లపక్ష విధియ నాడు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి పుట్టిల్లు అయిన గుడించా కు సోదరి సుభద్ర, సోదరుడు బలభద్రుడితో కలిసి వెళ్లి స్వామి వారు తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకొని మరల తిరిగి ఏకాదశి నాటికి ప్రధాన ఆలయానికి చేరుకుంటారని తెలిపారు. ఈ రథయాత్రలో పాల్గొన్న భక్తులకు ఆ పరమాత్ముడు అందరిని సుఖ సంతోషాలతో చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. జగన్నాథ స్వామిని దర్శించేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి దర్శనం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ని ఆదేశించారు. ఈ రథయాత్ర కార్యక్రమం లో కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, కోడూరు అప్పలరత్నం సత్యనారాయణ, మేరీ జోన్స్ రాజు, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర





**విశాఖపట్నం, జూన్ 27, మేజర్ న్యూస్:** విశాఖలో ఇస్కాన్ సంస్థ వారి ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది... సెంట్రల్ పార్క్ నుండి ప్రారంభమైన ఈ రథ యాత్రలో ముఖ్యఅతిథిగా విశాఖ పట్నం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ గారు, వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ పాల్గొన్ని స్వామి వారి రథాన్ని లాగారు....అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొని హారతిని ప్రజలకు చూపించి మంచి జరగాలని కోరుకున్నారు....ఈ రథయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు మంత్రి పార్థసారధి అభినందన



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని, యోగాంధ్ర వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అభినందించారు. జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ ను దుశ్శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం కార్యక్రమాన్ని ప్రణాళికాయుతంగా, అత్యంత విజయవంతంగా నిర్వహించిందని కొనియాడారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు కలెక్టర్ను అభినందించి.. శుభాకాంక్షలు తెలిపారు.

## వీఎంఆర్డీఏ కమిషనర్‌ను సన్మానించిన ఛైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, జూన్ 27, మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడిన యోగాంధ్రా కార్యక్రమాన్ని అధికారులందరితో రాత్రింబవళ్ళు కష్టపడి అత్యంత విజయవంతముగా నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన సందర్భంగా మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్‌ని శాలువా, పుష్పగుచ్ఛంతో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ సత్కరించారు.

(మొదటి పేజీ తరువాయి)

## పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ఎజెండా అంశాల తోపాటు 13 టేబుల్ అజెండా అంశాలతో కలిపి మొత్తం 299 అంశాలను పొందుపరిచగా, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 239 అంశాలు ఆమోదం పొందాయని మిగిలిన 60 అంశాలను వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఇంజినీరింగ్ విభాగం, రెవిన్యూ విభాగానికి సంబంధించి గుత్తలు, ఆశీలు, ఉద్యోగుల పరిపాలన పరమైన అంశాలు, ప్రజారోగ్య విభాగం అభివృద్ధి పనుల అంశాలకు సంబంధించి ఆమోదం పొందిన వాటిలో ఉన్నాయని, వాటిని చర్చించిన పిదప సభ్యులు పలు అంశాలను ఆమోదం తెలిపారని ఛైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జోనల్ కమీషనర్లు ఇప్పినాయుడు, కె.శివప్రసాద్, మల్లయ్య నాయుడు, బి.రాము, బి.ఆర్.ఎస్.శేషాద్రి, హేమావతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, పిడి యు.సి.డి పి.ఎమ్.సత్యవేణి, సెక్రటరీ బి.వి.రమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.పద్మజ, పర్యవేక్షక ఇంజినీర్లు కె.వి.ఎన్.రవి, పి.వి.వి.సత్యనారాయణ రాజు, గోవిందరావు, సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీరులు, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథుని రథయాత్ర



రథం పైకిఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ , విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు , తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ గండి బాబ్జి తొలి రథాయాత్రలను ప్రారంభించారు. దారి పొడుగునా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు రథాన్ని లాగడానికి పోటీపడ్డారు . గతంలో రథంపై ఉన్న ఇత్తడి కలశం పడి ఒక కానిస్టేబుల్ మృతి చెందిన నేపథ్యంలో పూల తో తయారుచేసిన కలశాన్ని రథంపై ఏర్పాటు చేశారు. మరోవైపు స్వామివారి రథం, వన్ టౌన్ మెయిన్ రోడ్ లో ఉన్న వినాయక స్వామి దేవస్థానం, ఆంజనేయ స్వామి దేవస్థానం, ఇసకొండ సత్యనారాయణ స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు జంక్షన్ వద్ద రథం ఆగి ఆయా దేవస్థానాల నుంచి తీసుకువచ్చిన మంగళహారతిని జగన్నాథ స్వామి వారు స్వీకరించారు. యాత్రలో భాగంగా పోలీసులు రోప్ టీం తో రథం చుట్టూ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గోడి విజయలక్ష్మి, వి.భాస్కర్ రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారత కమిటీ టిడిపి కన్వీనర్ గోడి నరసింహచారి తోపాటు దేవదాయ శాఖ అధికారులు వివిధ ఆలయాల ఈవోలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**నేడు మత్స్య అవతారం:** తొలి రథయాత్ర ఉత్సవం లో భాగంగా టర్నల్ సత్రముకు చేరుకున్న జగన్నాథ స్వామి వారు శనివారం మత్స్య అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తెల్లవారుజామున స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలు అనుమతిస్తామని దేవస్థానం వర్గాలు తెలిపాయి. అలాగే మధ్యాహ్నం వేయి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## జుత్తాడా హంతకునికి మరణశిక్ష

**విశాఖపట్నం , జూన్ 27, మేజర్‌న్యూస్ :** విశాఖలో సంచలనం రేకెత్తించిన ఆరు హత్యల కేసులో ఎట్టకేలకు సెన్సేషనల్ తీర్పు వెలువడింది.. 2021 ఏప్రిల్ 15న పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జుత్తాడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుని అప్పలరాజు అనే వ్యక్తి అతి దారుణంగా నరికి చంపాడు.. పాత పగలు...కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది.. నాలుగేళ్ల తర్వాత నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధిస్తూ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది.. నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధించడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎట్టకేలకు న్యాయం దక్కిందని సంతోషం వెలిబుచ్చారు. ప్రధాన నిందితుడు అప్పలరాజు కు ఉరిశిక్ష తో పాటు రూ. 10 వేలు జరిమానా కూడా 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ విధించారు. పాత కక్షలతో ఒకే కుటుంబంలో 6 గురిని అతికిరాతకంగా నరికి చంపినట్టు కోర్టు విశ్వశించింది. బమ్మిడి రమణ(63), బమ్మిడి ఉషారాణి(35), అల్లు రమాదేవి(53), నక్కళ్ల అరుణ (37), ఉషారాణి పిల్లలు బమ్మిడి ఉదయ్ నందన్(2), బమ్మిడి లిషిత(6 నెలలు) లను కిరాతకంగా హత్య చేసాడు.

## క్యాజు ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించిన మంత్రులు



**పార్వతిపురం, జూన్ 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మార్కెట్ యార్డ్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన క్యాజు ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తనిఖీ చేశారు. శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇన్చార్జి మంత్రి జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన క్యాజు ప్రాసెసింగ్ యూనిట్ను తనిఖీ చేశారు. అచ్చట జరుగుతున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రూ .74 లక్షలతో ఏర్పాటు చేసిన యూనిట్ను మహిళా సంఘాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

### గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట/ సాలూరు, జూన్ 27, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి శుక్రవారం మంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యలను విని వాటికి తగిన పరిష్కారాలను అందించడం జరిగింది. మంత్రివర్యుల కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను మంత్రివర్యులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా భూ వివాదాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు, మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించి పలువురు తమ అభ్యర్థనలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి ప్రజల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, పారదర్శకమైన మరియు ప్రజా పరిపాలనకు నిబద్ధతతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని, సమస్యల పరిష్కారానికి తోడ్పడ్డారు. వివిధ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు, మంత్రి గుమ్మడి సంధ్యారాణి చొరవను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల్లో విశేషంగా ఆదరణ పొందింది. ఇది ప్రజలకు న్యాయం అందించేలా, మంచి పాలన అందించేలా ఉపయోగపడుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.




## ధృవీకరణ పత్రాల కోసం విద్యార్థులు పడిగాపులు

### మక్కువ రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

### ఎవరూ పట్టించుకోవడం లేదంటున్న విద్యార్థులు



**మక్కువ, జూన్ 27 (మేజర్ న్యూస్) :** పాఠశాలలు , విద్యాసంస్థలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు కావలసిన కుల ధృవీకరణ, నివాస, ఆదాయ ధృవీకరణ ,తదితర ధ్రువీకరణ పత్రాలతో కోసం విద్యార్థులు మక్కువ రెవిన్యూ కార్యక్రమం వద్ద పడిగాపులు కాస్తున్నారు. గ్రామ సచివాలయంలో విద్యార్థులు కావలసిన ధ్రువపత్రాల కోసం అప్లై చేసుకున్నప్పటికీ సకాలములో మంజూరు కాకపోవడంతో గత్యంతరం లేక రెవిన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. అయినప్పటికీ విద్యార్థులకు సకాలంలో మంజూరు చేయాల్సిన కులం ఆదాయ నివాస తదితర ధ్రువీకరణ పత్రాలు అధికారులు మంజూరు చేయడం లేదని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వెల్లినప్పటికీ వారి మీద వీరు , వీరి మీద వారు చెప్పుకుంటున్నారే తప్ప.! విద్యార్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడంలో కార్యాలయ వర్గాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి అన్న ఆరోపణలు లేకపోలేదు. ఏదో వంకతో ధ్రువీకరణ పత్రాలు సకాలంలో మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు రెవెన్యూ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. జిల్లా కలెక్టర్ వారు విద్యార్థులు కావలసిన ధృవీకరణ పత్రాలు సకాలంలో అందజేయాలన్న ఆదేశాలు జారి చేసినప్పటికీ , మక్కువ రెవిన్యూ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాలు అమలు కావడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇంజనీరింగ్, చదువుల కోసం కౌన్సిలింగ్ తేదీలు సమీపిస్తుండటంతో రెవెన్యూ కార్యాలయం నుండి పొందాల్సిన ధృవీకరణ పత్రాలు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితిలు దాపరిచాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వారు స్పందించి మక్కువ రెవెన్యూ కార్యాలయం నుండి విద్యార్థులకు అందించాల్సిన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## అరకులో వీఎస్ కే గ్రూప్ హోటల్స్, రిసార్ట్స్ స్థాపన

### సీఎం చంద్రబాబుతో రిసార్ట్స్ స్థాపనకు అవగాహన ఒప్పందం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** అరకులో వీ ఎస్ కే రిసార్ట్స్ మరియు హెూటల్స్ ను త్వరలోనే స్థాపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో అవగాహన ఒప్పందాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ శుక్రవారం అవగాహన ఒప్పందం చేసుకున్నారు. విజయవాడలో జరిగిన పర్యాటక సమావేశం - టెక్ 2.0 కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ సమక్షంలో పై అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నారు. అరకు లో వీ ఎస్ కే గ్రూపు హెూటల్స్ మరియు రిసార్ట్స్ స్థాపనకు వీరేష్ చంద్ర దేవ్ శ్రీకారం చుట్టడాన్నీ ఈ ప్రాంత ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పనిదినాలు పెంచాలి



**సీతానగరం జూన్ 27 మేజర్ న్యూస్.** మండలం చినబోగిల గ్రామంలో ఉపాధి వేతన దారులతో మాట్లాడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్ శర్మ . ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన తర్వాత వ్యవసాయ పనులు తగ్గుముఖం పడుతున్నాయని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి పథకమే ఆసరాగా నిలబడి ఆర్థికంగా ఆదుకుంటుందిని, అందువలన ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు పెంచాలని రోజూ వేతనం 600 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల ప్రజలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, సిఐటియు ఉపాధ్యక్షురాలు వాకాడ ఇందిర, గంట జ్యోతి, ఆర్,రాము, గవర వెంకటరమణ,సిహెచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది ప్రభుత్వ పాఠశాలలే



**సీతానగరం జూన్ 27 మేజర్ న్యూస్:** విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది ప్రభుత్వ పాఠశాలే అని మరిపి వలస ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వాలేటి తవిటి నాయుడు అన్నారు. ఈ మేరకు అడ్మిషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో మరిపి వలస పాఠశాలకు ఫీడింగ్ విలేజెస్ గా ఉన్నటువంటి సూరంపేట గుచ్చుమి. చిన్నా రాయుడు పేట తదితర విలేజ్ ఉపాధ్యాయ బృందమంతా కూడా సందర్శించి తల్లిదండ్రులను కలవడం జరిగింది పేరెంట్స్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఐదుగురు విద్యార్థులను పాఠశాలలో చేరడం జరిగింది . 5 విద్యార్థులు తో కలిపి 56 మంది నూతన విద్యార్థులు చేరడంతో ఈ విద్యా సంవత్సరం మా పాఠశాలలో 205 కు రోలు పెరిగిందని సుమారుగా మనజిల్లాలో ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇంత మంది విద్యార్థులు చేరడం అనేది నిజంగా ఆశ్చర్యకరము అని ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు వివిధ గిరిజన గ్రామాల్లో కూడా ప్రభుత్వం పాఠశాల యొక్క ప్రాధాన్యతను సౌకర్యాలను సదుపాయాలను ఉపాధ్యాయుల యొక్క నైపుణ్యాలను వారికి వివరించి ఆ పిల్లల్ని మా పాఠశాల చేర్చుకునే విధంగా వారు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## గొర్రెలు,మేకలకు నట్టలనివారణ మందు వేయించాలి



**గరుగుబిల్లి, జూన్ 27, మేజర్ న్యూస్:** గొర్రెలు మరియు మేకలకు, ప్రస్తుత వర్షాకాలంలో పలు రకాల వ్యాధులు ఆశించకుండా ఉండేందు కుగాను విధిగా నట్టల నివారణ మందును వేయించాలని మండల పరిధిలోని నాగూరు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతి అన్నారు.మండలరోని సంతోషపురం పంచాయతీ పరిధి లోని పిట్టలమెట్ట గ్రామంలో నాగూరు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును వేశారు. ఈసందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ స్రవంతి మాట్లాడు తూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందును వేయించడం వల్ల ఏలిక పాములు,నులిపురుగులు నివారణ అవుతాయని పేర్కొన్నారు. తద్వారా గొర్రెలు మేకలు ఆరోగ్యంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈమేరకు విధిగా నట్టల నివారణ మందును వేయించాలని తెలిపారు.ఈకార్య క్రమంలో పశు వైద్య సిబ్బంది మంత్రబుడ్డి శ్రీరాములునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ కోటలో వైభవంగా జగన్నాథ స్వామి రథయాత్ర



**లక్కవరపుకోట, జూన్ 27, మేజర్ న్యూస్:** ఎల్ కోట మండల కేంద్రంలో జగన్నాథ స్వామి రథయాత్ర శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ గ్రామ పెద్దలు భక్తుల సహకారం తో నూతనం గా నిర్మించిన రథం పై స్వామి వారు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపు కనుల పండుగను తలపించింది గ్రామం లోని ప్రధాన వీదుల్లో రథ యాత్ర జరుగగా కొత్త రథం పై వూరేగు తున్న స్వామి రూపాన్ని ని చూసి భక్తులు భక్తి మయంతో పరవశించి పోయారు ఈ సందర్భంగా వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ మాట్లాడుతూ ఊరిలోని జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవ సందర్భంగా ఎల్కోట గ్రామంలో శుక్రవారం నుంచి జూలై ఆరు వరకు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శుక్రవారం నాడు సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు అలాగే సాయంత్రం పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశామని అన్నారు ఎన్నో ఏళ్లుగా సీతారామ ఆలయంలో పూజలు అందుకుంటున్న జగన్నాథ స్వామికి ఈ ఏడాది రెండు లక్షలు పైకి లకు భక్తుల అందించిన ఆర్థిక సహాయంతో నూతన రథాన్ని తయారుచేసి మొట్టమొదట రథయాత్రను శుక్రవారం నాడు ప్రారంభించామని భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని ఈ బ్రహ్మాండాన్ని నడిపించే శక్తి వంతుడు దయామయుడు సమస్త జగత్తుకు ఆధారపడుతూ రక్షకుడు అయినా జగన్నాథ స్వామి బలభద్ర సుభద్ర ల సమేతంగా ఆసీనుడై భక్తులచే పూజలు అందుకుంటున్నారని స్వామినినమ్మిన వారికి ఎటువంటి ఆపదలు కష్టాలు ఉండవని ఈ ఉత్సవాల్లో భక్తులు క్రమం తప్పకుండా పాల్గొని జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందాలని నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఈ ఒక్కరికి జగన్నాథ స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

# ఆయన అనుమతి ఉంటే అన్నీ ఉన్నట్లే.!

- షిఫ్టింగ్ లెటర్ లేకుండా, పాఠశాల షిఫ్ట్ చేసుకోవచ్చు.!
- ప్రభుత్వం సెలవు దినాల్లో తరగతులు నిర్వహించు కోవచ్చు.!
- నిబంధనలకు విరుద్ధంగా ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా ఫర్వాలేదు.!
- ఆరోపణలపై స్పందించని విద్యాశాఖాధికారి పై డిఈ కు పిర్యాదు.!

**మెరకముడిదాం, జూన్ 26 మేజర్ న్యూస్:** ఆయన అనుమతి లభించినట్లయితే ఏ అనుమతి లేకుండా అన్నీ ఉన్నట్లేనని మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్ర శేఖర్ పై ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మండలంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టాను రాజ్యంగా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతూ విద్యార్థుల మీద ఆ భారం మోపుతున్నారని విమర్శలు వస్తున్నాయి. దీని వల్ల విద్యా హక్కు చట్టం అమలుకు తూట్లు పొడుస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి. స్వయానా మండల విద్యా శాఖాధికారిపైనే కొన్ని ప్రయివేటు పాఠశాలల యజమానులు నుండి ఒకరు ఆధారాలతో కూడిన ఆరోపనులు చేయడం విశేషం. ఆ పిర్యాదులు మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్ర శేఖర్ కు పలు మార్లు వెళ్లినట్లు సమాచారం. ఫిర్యాదులు వెళ్లిన క్రమంలో ఆ ఎం ఈ ఓ "అయితే నాకేంటి " అన్నట్లు వ్యవహరించడం తో ఈ క్రమంలో కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజామాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలూ ఉన్నాయి. మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల లో కొన్ని పాఠశాలలు యాజమాన్యాలు తాము విద్యాశాఖ గొడుగు క్రింద లేనట్లు స్వయం ప్రతి పత్తిగా విద్యాసంస్థలను నడుపుతూ, ప్రభుత్వ నిబంధనలును బేఖాతర్ చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఉదాహరణకి ఒక పాఠశాల గతంలో ఒక ప్రదేశంలో ఉంటే, ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు తీసుకోకుండా, షిఫ్టింగ్ లెటర్ అధికారులకి సమర్పించకుండా, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల మార్చినట్లు సమాచారం. దీనికి ఎం ఈ ఓ వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మరొక పాఠశాలైతే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని ప్రైవేటు వాహనాల్లో పిల్లలను ఎక్కిస్తున్నట్లు, మరొక పాఠశాలలో ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లో తరగతులను నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదేశాలు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం. పైవిషయాలపై ఇటీవల పలు పత్రికల్లో పలు కథనాలు వెలువడినప్పటికీ మండల విద్యాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలలను సందర్శించిన దాఖలాలు లేవు. తనిఖీ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చే తీరిక మండల విద్యాశాఖ అధికారి కి లేదు. వీటిని గాలికొదిలేసి" అయితే నాకేంటి" అన్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎం. చంద్ర శేఖర్ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణ ఉంది. మండలం లో గల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు లో ఒకరు ఇటీవల మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్ర శేఖర్ పై జిల్లా విద్యాశాఖాధికారి పై పిర్యాదుచేసినట్లు కూడా తెలియ వచ్చింది. ఇంత జరిగినా ఎం ఈ ఓ చంద్ర శేఖర్ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. వస్తున్న ఆరోపణలు నిజమైతే, ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు కనుక ఒక వేళ నిజంగా నిభందనలును ఉల్లంఘించి ఉంటే మండల విద్యాశాఖ అధికారి చర్యలకు ఉపక్రమించక పోవడానికి కారణాలు ఏమిటన్నది ఆయన కే తెలియాలి. పిర్యాదులు అందినా విచారణ చేయకపోవడం తో ముమ్మాటికీ ఇది లాలూచీ వ్యవహారమేనని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ ఇకనైనా ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసి వాస్తవాలను జిల్లా విద్యాశాఖ అధికారి వారికి నివేదిక రూపంలో సమర్పించాల్సిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారి పైన ఎంతైనా ఉంది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**పూసపాటి రేగ, జూన్ 27, మేజర్ న్యూస్:** మండలంలోని రెల్లివలస గ్రామానికి చెందిన ప నాగమణి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే లోకం మాధవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. నాగమణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. దీనితో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.35 వేల చెక్కును ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరైన ఆ చెక్కును ఎమ్మెల్యే లోకో నాగ మాధవి చేతుల మీదగా మీదగా అందజేయగా ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఈశ్వరరావు, కంది అప్పన్న, జనసేన నాయకులు పతివాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** మండలంలో ఉన్న 27 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీలో ఉన్న గ్రీన్ అంబాసిడర్లకు ప్రతిరోజు అందివ్వాలని ఎంపీడీవో త్రివిక్రమ రావు తెలిపారు. శుక్రవారం ఆయన మండ పంచాయతీని సందర్శించి ప్రజలకు పలు సూచనలు చేశారు. పంచాయతీలో ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్ లో ఆటో రిక్షాలపై వస్తున్నారని వీరికి ప్రజలు పూర్తిగా సహకరించి తడి చెత్త పొడి చెత్త లను వేరువేరుగా అందిస్తే గ్రీన్ అంబాసిడర్లు డంపింగ్ యార్డ్ కి తీసుకువెళ్తారని అన్నారు. డంపింగ్ యార్డ్ లో నిర్దేశించిన ప్రదేశంలో ఆ చెత్తను వేరువేరుగా వాళ్ళు దింపుతారని అన్నారు. మండ గ్రామంలో 180 ఇల్లు ఉన్నాయని, ఇద్దరు గ్రీన్ అంబాసిడర్లను నియమించామని అన్నారు. అలాగే గ్రామంలో ఆశ వర్కర్లు కూడా ఉన్నారని ఏదైనా ఆరోగ్య విషయాల్లో సలహాలు సూచనలు చేస్తారని అన్నారు. అలాగే గ్రామంలో 600 కేజీల వర్మీ కంపోస్టు షెడ్ లు ఉన్నాయని, ప్రజలు ఇచ్చిన తడి చెత్త పొడి చెత్తలను వర్మీ కంపోస్టు షర్టులో గ్రీన్ అంబాసిడర్లు వేస్తారని తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న 20వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. రోజుకు రెండుసార్లు రక్షిత మంచినీటి పథకం ట్యాంకును నింపాలని, ప్రజలకు అందుబాటులో ప్రతిరోజు నీటిని అందించాలని తెలిపారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శ్మశాన వాటిక అభివృద్ధికి సహకరించండి



**చీపురుపల్లి జూన్ 27 మేజర్ న్యూస్:** పట్టణంలోని లావేరు రోడ్డుకి అనుకొని ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చెయ్యాలని కోరుతూ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు కి టీడీపీ పట్టణ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటికకు సిసి రోడ్డు, ప్రహరీ గోడ, నీటి సదుపాయం తదితర పనుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేయమని కోరారు. స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేస్తామని రామ మల్లిక్ నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు గవిడి నాగరాజు, రౌతు కనకరాజు, వివేక్, శేఖర్ సాయి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ అరెస్ట్



**రామభద్రపురం, జూన్ 27, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జోగిందొర వలస గ్రామంలో ఈ నెల 21న జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన కేసులో శుక్రవారం వంగ పండు వళ్ళం నాయుడును అరెస్ట్ చేసినట్లు ఇంచార్జి డీఎస్పీ రాఘవులు తెలిపారు. ఈ ప్రమాదంలో బొబ్బిలి మండలం మోసూరు వలస గ్రామానికి చెందిన మోసూరు భాస్కరరావు మృతి చెందాడు.అయితే ఆ రోజు డ్రైవర్ వళ్ళం నాయుడు మృతుడు భాస్కరరావు మరో వ్యక్తి దేసర్ల లక్ష్మణరావు పూటుగా మద్యం తాగి ముగ్గురూ తగువు లాడుకున్నారు. ఈ క్రమంలో బ్లేడ్ ట్రాక్టర్ ఎక్కి వస్తుండగా దారి మధ్యలో ఒక గొయ్యి ఉండడంతో తూలి పడి భాస్కర రావు మృతి చెందడం జరిగింది. మృతుడు ఎస్టీ వర్గానికి చెందిన వాడు కావడంతో అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు, ఎస్ఐ ప్రసాదరావు ఏ ఎస్ఐ ఆర్ అప్పారావు పోలీసు సిబ్బంది పాలుగున్నారు

## పోలింగ్ కేంద్రాలు పెంపు



**రామభద్రపురం, జూన్27, మేజర్ న్యూస్:** మండలంలో మరో 5 పోలింగ్ కేంద్రాలు పెంచినట్లు తహసిల్దార్ అజురపిజాన్ తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం వివిధ పార్టీల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200 ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలు విడదీయాలనే నిబంధన ఎన్నికల సంఘం విధించడం తో మండలంలోని అదనంగా 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున మరో 5 అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 1200 మందికి ఒక పోలింగ్ కేంద్రం ఉండడంతో సమయం చాలక పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధన అమలు చేసే ప్రతిపాదన వచ్చిందన్నారు.ఇందులో భాగంగా కొట్టక్కి, మిర్తి వలస,మట్టుర్లవలస గ్రామాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రం ఆరిక తోట లో 2 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.అలాగే మండలంలో శిధిలావస్థలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వాటికి మరమ్మత్తులు చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ఉప తహసిల్దార్ గౌరీ శంకర్,మండల టీడీపీ అధ్యక్షుడుకారణం విజయ్ భాస్కరరావు .టి డి. పి.. నాయకులు.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోంది: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 27, మేజర్ న్యూస్:** ప్రభుత్వంబీసీ విద్యార్థినీలకు విద్యార్థుల ఎంతో ప్రాధాన్యత అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని ఎమ్మెల్యే లలిత కుమారి అన్నారు శుక్రవారం లక్కవరపుకోటలో గల తన క్యాంపు కార్యాలయంలో రంగాపురం మహాత్మ జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ గురుకుల స్కూల్లో ఐఐటీలో 10 సీట్లు సాధించిన విద్యార్థి నీలు పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఇతర ఉపాధ్యాయనీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాం ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటు కోగా సీట్లు సాధించి పది మంది విద్యార్థి నీలను మంచి విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే లలిత కుమారి దంపతులు అభినందించారు ఎం జే సి విద్యార్థులు అధిక మంది సీట్లు సాధించడం పై ఆమె ఆనందం వ్యక్తం చేశారు... మార్చిలో విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కూడా స్కూల్ విద్యార్థులందరూ మెరుగైన ఫలితాలు సాధించారని ఇలాగే అందరూ కష్టపడి బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు

## జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించిన సర్పంచ్ బృందం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్ బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించడంతో పాటు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల (టాయిలెట్స్) స్థితిని పరిశీలించారు.అలాగే, హెడ్‌మాస్టర్ భీముడు మరియు విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించడం ద్వారా విద్యార్థుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నామని అన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులతో భోజనం చేసి, పారిశుధ్యం, బోధన విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం విషయంలో వంట చేస్తున్న వారు చక్కగా వండి పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరీ శంకర్రావు, ఉపసర్పంచ్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



**నెల్లిమర్ల, జూన్ 27, మేజర్ న్యూస్:** సీసీ కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని ఎస్ఐ బి గణేష్ అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి మొయిద జంక్షన్ వద్ద 14 వార్డు కౌన్సిలర్ జనా సంధ్యా రాణి, జనసేన నాయకులు జనా ప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్ఐ ప్రారంభించారు. ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు లేకుంటే నేరాల నియంత్రణ కష్టమవుతుందని, అలాగే విచారణలో తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. మిగతా ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## విద్యార్థుల హాజరు శాతం తక్కువ నమోదుపై ఆగ్రహం



**రామభద్రపురం, జూన్ 27, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడంపై బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి మోహనరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అయ్యి పక్షం రోజులు దాటినప్పటికీ 50 శాతం కూడా విద్యార్థులు రాకపోవడం పై ఉపాధ్యులని ప్రశ్నించారు.అలాగే ఉపాధ్యాయులు సమయ పాలన పాటించక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే చీపురుపల్లి, గరివిడి,రామన్న దొర వలస గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం మెరుగ్గా ఉందని డి రాజేరు, గజపతి నగరం,వేపాడ పాఠశాలల్లో 40 శాతం కన్నా తక్కువ హాజరు శాతం ఉందని తెలిపారు.అలాగే విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు జూలై 5 న మెగా తల్లి దండ్రుల సమావేశాన్ని పండగ వాతావరణంలో చేసేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆరోజు పిల్లలకు,తల్లి దండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించాలని తెలిపారు.

## డిడిఓ,డిపిఓ కార్యాలయాలను పరిశీలించిన జెడ్పీ సీఈవో



**బొబ్బిలి, జూన్ 27: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామ సచివాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసు, డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం, మరియు ఎన్ఆర్ఈజీఎస్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారుల కార్యాలయం ను శుక్రవారం జిల్లా సిఇఓ బి వి సత్యనారాయణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాధపురం సచివాలయం పైన తాత్కాలిక అధికారి కి భవనాలు ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఇఓ ఆర్. వెంకటరమణ, డిడిఓ మరియు డి ఎల్ డిఓ ఎం. కిరణ్ కుమార్,ఎంపిడిఓ పి. రవికుమార్, పంచాయతీ రాజ్ డిఈ ఎం. అప్పారావు, ఏది రాజశేఖర్, సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి






**బొబ్బిలి జూన్ 27: మేజర్ న్యూస్:** గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏడాది పాలన లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల పై ప్రభావం అనే అంశంపై శుక్రవారం ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సదస్సు కు ముఖ్య వక్తగా వచ్చిన ఎ.అజశర్మ మాట్లాడారు. ప్రధానంగా విద్య,వైద్యం,పరిశ్రమలు, కార్మికులు వారి జీవన విధానం పై ప్రభావం తీవ్రంగా ఉంది. పరిశ్రమలు మూత,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల మార్పు, పని గంటలు పెంపు, పెన్షనర్లకు కొత్త చట్టం, నిరుద్యోగం, పబ్లిక్ సెక్టార్ ను పబ్లిక్ గా అమ్మే పనులు వేగవంతం చేస్తున్నారని అన్నారు. ఇదీ ఏడాది పాలనలో ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన కానుక అని అన్నారు. కనుక మన చట్టాలు, హక్కులు, కాపాడు కోవడం కోసం పోరాటాలే శరణ్యం అన్నారు. ముఖ్యంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాయబడుతున్నాయి అన్నారు. ఇదే కొనసాగితే పబ్లిక్ సెక్టార్ సంక్షోభంలో పడపోతుందని అన్నారు. మన దేశాన్ని ప్రజలే రక్షించగలరు. పాలకులకు పబ్లిక్ సెక్టార్ ను అమ్మే పనిలో ఉన్నప్పుడు ప్రతిఘటనలే కాపాడుతాయి అన్నారు. రాబోయే జూలై 9 సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి, జెవివి నాయకులు శివానంద్, సిఐటియూ నాయకులు శంకరరావు లు మాట్లాడారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర మహిళ విభాగం జాయింట్ సెక్రటరీగా తూముల



**బొబ్బిలి, జూన్ 27, మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీగా బొబ్బిలి నియోజకవర్గానికి చెందిన తూముల అచ్చుతవల్లి ని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నియమించారు. అనంతరం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ,జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ,(చిన్న శ్రీను ని తూముల దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్టేట్ మహిళ విభాగంలో స్థానం కల్పించినందుకు గాను మాజీ ముఖ్యమంత్రివర్యులు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మ రాష్ట్ర మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ ,తూముల భాస్కర్ రావు, అచ్చుత వల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా దర్బార్‌లో ఫిర్యాదుల స్వీకరణ



**చీపురుపల్లి జూన్ 27 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం న స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోగల నాలుగు మండలాల ప్రజలకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన అర్జీలను ఆయన స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మెరకముడిదాం, గుర్ల మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన సేవలను అందించాలి



**పూసపాటి రేగ, జూన్ 27, మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల కు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జీవన్ రాణి వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జీవనరాణి ఆకస్మికంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ ఆర్ సి, ఆర్ సి హెచ్ వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసూతి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు మార్గ నిర్దేశం చేశారు. రానున్న కాలం కాలానుగున వ్యాధుల కాలం కావడంతో అతిసారం ప్రబలకుండా ఇప్పటినుంచే గ్రామాల్లో ఆహ్లాద వాతావరణంతో పాటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం హెల్త్ కమ్యూనిటీ అధికారి చంద్రశేఖర్ రాజు, వైద్య అధికారిని ప్రమీలారాణి, నానమ్మ, వేదమని, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్‌కు సన్మానం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** ఇటీవలే పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన జలుమూరి మణి కుమార్ కి పలు గిరిజన సంఘాల నాయకులు పార్వతీపురంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన సంఘాల నాయకులు నిమ్మక సింహాచలం, మంచాల ఈశ్వరరావు, కోలక గౌరమ్మ, పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, పాలవలస భగవాన్, రొబ్బా లోవరాజు, గొర్లి భవాని ప్రసాద్, అద్దాకుల నరేష్, మండంగి త్రినాథ్, యస్.మణికంఠ, ఐటిడిఏ అకౌంట్స్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, మేనేజర్ శివకుమార్, ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు






**పార్వతీపురం, జూన్ 27,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్నటువంటి సమస్యలన్నింటినీ అధిగమించి ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో ఈ ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటూ ఈ నెల 23వ తేదీన రాష్ట్రస్థాయిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని అనుకున్నామని, అందులో భాగంగా తొలిసారిగా పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏడాదికి ముందు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటికి ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉందన్న సంగతి అందిరికీ తెలుసునని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, సమర్థవంతమైన, అనుభవమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రావడంతో రాష్ట్రాన్ని క్లిష్టపరిస్థితిల నుంచి బయటకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 165 సీట్లతో తమ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, అందుకోసం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు. 2014-19 సం.లో రాష్ట్ర జీడిపి 15 శాతం ఉండగా, తదుపరి వచ్చిన ప్రభుత్వంలో 8 నుంచి 10 శాతానికి పడిపోయిందని, మరలా దాన్ని ఘాడిలో పెట్టి 2023-24 నాటికి 12.94 శాతం రాష్ట్ర జీడిపి వచ్చేటట్లు ఈ ప్రభుత్వం కృషిచేసిందని గుర్తుచేసారు. తల్లికి వందనం పేరిట కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు రూ. 8,700 కోట్ల నిధులను 67 లక్షల మంది తల్లుల ఖాతాలో నగదును జమచేసినట్లు మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను వ్యవసాయ సాగు కొరకు రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మన రాష్ట్రం వ్యవసాయంపై ఆధారపడి ఉందని, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకొని వ్యవసాయంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. అలాగే వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తూ, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తున్నామని, ఎప్పుడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గం.లల్లోగా రైతుల ఖాతాల్లో నగదును జమచేసి రికార్డు సృష్టించామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4వేల నుంచి రూ.15వేల వరకు పెంపుదల చేస్తూ ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటివద్దనే పింఛన్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 65 లక్షల మందికి రూ.34వేల కోట్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పేదవారికి ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గం లోనూ ఒక అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 200 అన్నాక్యాంటీన్లలో రూ.5లకే ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మరొకటి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకమని, దానిలో భాగంగా వాటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో మహిళా లబ్ధిదారులు ముందుగా డబ్బులు పెట్టి గ్యాస్ కొనుగోలు చేస్తున్న ఇబ్బందులను గుర్తించి, ఇకపై ముందుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేసి, ఆ నగదుతో గ్యాస్ సిలిండర్లు కొనుగోలు చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం మంది ఉద్యోగులతో జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ప్రణాళికలను సిద్ధం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లాలో జీడి దిగుబడి బాగా ఉందని, అందుకే జిల్లా ప్రధాన కేంద్రంలో జీడి ప్రోసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసామని, తద్వారా ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు.విద్యావ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయని, తద్వారా పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సంగతిని మంత్రి గుర్తుచేసారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగా ఈ మాసంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నత పాఠశాల స్థాయి వరకే ఉండే మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థుల వరకు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. గతంలో గుంతలు పడిన రహదారులతో ప్రజలు నానా అవస్థలు పడేవారని, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో అన్ని రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో డోలీ మోతలు గతంలో ఉంటే , వాటికి పూర్తిగా స్వస్తి పలికి 110 గ్రామాలకు బ్రహ్మాండమైన తారు రోడ్లను వేసి రహదారి సౌకర్యం కల్పించగలిగామని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన రీసర్వే వలన భూవివరాలు, రికార్డులు సక్రమంగా లేక రైతులు, భూయజమానులు చాలా నష్టపోయారని అన్నారు. తద్వారా అనేక రెవిన్యూ సమస్యలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. వాటిని ఏడాదిలోగా ప్రక్షాలన చేస్తూ సరైన రికార్డులను సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేసారని, దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ , కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరీ, స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఐటిడిఏ పీఓలు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ 50 ప్రత్యేక బ్యాచ్ ఎంపిక పరీక్ష నిర్వహణ విజయవంతం

**పార్వతీపురం, జూన్ 27, మేజర్ న్యూస్ :** సూపర్ 50 ప్రత్యేక బ్యాచ్ ఎంపిక పరీక్ష చాకలి బెలగం లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ పరీక్షలో మొత్తం 288 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఈ సూపర్ 50 బ్యాచ్ పథకంలో మార్కుల ప్రాతిపదికన ఎంపిక కాబడిన 50 మంది బాలురకు, 50 మంది బాలికలకు వేర్వేరు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులుకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. పరీక్ష అనంతరం తక్షణమే స్పాట్ వాలిడేషన్ నిర్వహించి, 50 మంది బాలురను, 50 మంది బాలికలను ఎంపిక చేసి ఫలితాలను ప్రకటించారు. పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అధికారులును, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆర్.కృష్ణవేణి, ఉప



విద్యాశాఖాధికారి జ్ఞాన ప్రకాశ్, సూపరింటెండెంట్ కె.దేశ్, ఎఎంఓ ఆదినారాయణ, జిసిడిఓ కొండమ్మ, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, రాష్ట్ర స్థాయి పరీక్షల పరిశీలకులు జి. జాస్పన్ దేవరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలల్లో ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించాలి




**పార్వతీపురం,జూన్27, మేజర్ న్యూస్ :** బాలల్లో ఆరోగ్య సమస్యలు,శారీరక,మానసిక వైకల్యాలు,లోపాలు ముందుగానే గుర్తించాలని ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. 21 వార్డులో గల చిల్డ్రన్ కేర్ హోమ్ లో జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం(డిఇఐసి) వైద్య బృందం శుక్రవారం పిల్లలకు చేపట్టిన వైద్య పరీక్షలను ఆయన పర్యవేక్షించారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ భరత్ చంద్ర వైద్య తనిఖీలు చేపట్టారు. పుట్టుక,ఎదుగుదల లోపాలు,వ్యాధులు, వైకల్యాలు, వాటికి సంబంధించి లక్షణాలు ఏవైనా ప్రస్పుటత మవుతున్నాయా అని పరీక్షించారు.హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో బాగంగా పుట్టుక,ఎదుగుదల లోపాలు,వ్యాధులు, వైకల్యాల(4డి) తో గుర్తించిన పిల్లలకు డిఈఐసి కేంద్రంలో తగు చికిత్స,పర్యవేక్షణ చేయడం జరుగుతుందని గ్రహణం మొర్రి(పెదవి చీలిక)కి శస్త్ర చికిత్స లు చేయించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది సర్వే చేసి పిల్లల్లో ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించాలని తద్వారా సమస్యలను పరిష్కరించి బాలలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్ ను అందజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పిడియాట్రిషియన్ డా ఎల్. భరత్ చంద్ర,వైద్యులు డా సౌజన్య, డిఇఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట/ సాలూరు, జూన్ 27, మేజర్ న్యూస్ :** ఈ రోజు సాలూరు పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడిన రథయాత్ర మహోత్సవంలో గిరిజన సంక్షేమ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ మహోత్సవం సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామి, సుభద్రా దేవి, బలభద్రుని విగ్రహాలను భక్తులు రథాలలో నిలుపుకొని మంగళవాయిద్యాల మధ్య ఊరేగించారు. మంత్రివర్యులు స్వయంగా రథాన్ని లాగుతూ భక్తులతో మమేకమయ్యారు. “ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తి భావనను పెంపొందిస్తాయి. మన సంస్కృతిని నిలబెట్టే విధంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి” అని అన్నారు.

## నేడు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం: మధు



**గరుగుబిల్లి జూన్ 27, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించనున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు వెల్ల డించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న సమావేశంలో గ్రామ మండల కమిటీల నియామకం నిమిత్తం ఎన్నికల పరిశీలకులు హాజరవుతున్నారని మధుసూద నరావు పేర్కొన్నారు.విస్తృతస్థాయి సమావేశంకు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆరేటి మహేష్ హాజరవు తున్నారని తెలిపారు.ఈమేరకు విస్తృత స్థాయి సమావేశంకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యకర్తలు, హాజరు కావాలని మండల టిడిపి అధ్యక్షులు మధుసూదనరావు కోరారు.

## గొర్రెలు, మేకల్లో ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్న నాయుడు ఆదేశాలు మేరకు ఈనెల 26 నుండి జులై 10 వరకు మండలం లో ఉన్న గొర్రెలు మరియు మేకలు పెంపకం దారులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమం చేపడుతున్నామని మండల పశు వైద్యాధికారి పి. లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎల్విన్ పేట పరిధిలో గల కలిగొట్టు గ్రామం లో 120 గొర్రెలు మరియు 525 మేకలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. అలాగే మిగిలిన గ్రామాల్లో జులై 10 తేదీ వరుకు ఈ కార్యక్రమం పశు సంవర్ధ శాఖ వారి ద్వారా నిర్వహించడం జరుగుతుందనీ, కావున మండలంలో గల గొర్రెలు మేకలు పెంపకం దారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పశు సంవర్ధ సహాయకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. లిలినట్టల నివారణ మందును పశువులకు వేయడం వలన లాభాలు: గొర్రెలు,మేకలు (జీవాలు) పిల్లలు మరియు పెద్దవాటిలో మరణాలు నివారించబడతాయి. పిల్లలు అధిక బరువుతో జన్మిస్తాయి. పాలు, మాంసం ఉన్ని దిగుబడి పెరగటంతో రైతులకు నాణ్యమైన ఉత్పత్తి కి అవకాశం ఉంటుంది.జీవాలు త్వరగా బరువు పెరిగి రైతుకి అధిగా దిగబడి పొందే అవకాశం ఉంటుంది.జీవాలు ఆరోగ్యంగా బలంగా చురుకుగా ఉండి వ్యాధి ని తట్టుకొనే శక్తి నీ పొందుతాయి.

## కోటి రూపాయలు ఇచ్చినా టీడీపీ కార్యకర్తలు లొంగిపోరు: ఎమ్మెల్యే విజయచంద్ర



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు అని కోటి రూపాయలు ఇచ్చినా ప్రలోభాలకు లొంగి పోరని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు పార్వతీపురం నియోజకవర్గంకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీలు పార్టీ సీనియర్ నాయకులతో శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ బిజెపికి ఆర్ఎస్ఎస్, హైదరాబాదులో మజ్లీస్ పార్టీలు మాదిరిగా కోట్లాది రూపాయలతో ప్రతిపక్షాలు ఎన్నో ప్రలోభాలు పెట్టినా టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆశ పడరాదని ఉద్బోధించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవి లభిస్తుందని అలాగే ఉజ్వల భవిష్యత్తు కూడా అందుతుందని పేర్కొన్నారు టిడిపిలో ప్రతి ఒక్కరూ కార్యకర్తేనని, అధినేత చంద్రబాబు ఈ విషయాన్ని అనేక సందర్భాలలో స్పష్టం చేశారని వెల్లడించారు. ఇతర పార్టీలు మాదిరిగా టిడిపిలో నియంతృత్వం అహంకార ధోరణి కనిపించదని తెలియజేశారు. త్వరలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి గత ఏడాదికాలంగా చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సి ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. పార్టీ పరిశీలకుడిగా వచ్చిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పట్ల ప్రజల్లో ప్రత్యేక అభిమానం ఉంటుందని దాన్ని మనం సద్వినియోగం చేసుకోవాల్సి ఉందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో కురుపాం, పాలకొండ, సాలూరు పార్టీ పరిశీలకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పరీక్ష పుస్తకాలు అందజేత




**పాలకొండ, జూన్ 27, మేజర్ న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం నకు ఉపాధ్యాయులు సాహిని రమేష్ పట్నాయక్ పరీక్ష పుస్తకాలనం గ్రంధాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు కు అందజేశారు. ఇందులో నీట్ పరీక్ష పుస్తకాలను మరియు ఇంటర్మీడియంట్ పుస్తకాలను కొన్ని మోడల్ పుస్తకాలను ప్రవేశ పరీక్షల కోసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకాలు విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎంతో గానో ఉపయోగ పడతాయని, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సద్వినియేగం చేసుకోవాలన్నారు.

## చిన మేరంగి శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న శత్రుచర్ల విజయరామరాజు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 27 (మేజర్ న్యూస్):** జి ఎం వలస మండలం, చిన మేరంగి గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు పాల్గొన్నారు. చిన మేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి ఆలయం నుండి బలబద్ర సుభద్ర జగన్నాథ స్వామి విగ్రహాలను ఊరేగింపుగా మేళ తాళాలతో రథం పైకి తీసుకువచ్చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శత్రుచర్ల వంశీయులు మొదటి పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ప్రత్యేక పూజలు చేశారు. జులై ఒకటవ తేదీన హిరాపంచమి మహోత్సవం జరుగుతుందని ఐదవ తేదీన మారు రథయాత్ర జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి గిరిధర్ పాత్రో తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ టీకాల కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 27, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గరుగు బిల్లి, ఉల్లిభద్ర,పశు సంవర్ధక శాఖ కార్యాలయాల పరిధిలోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు ఆదేశాలు మేరకు వచ్చే నెల10వ తేదీ వరకు గొర్రెలు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్య క్రమం చేపడుతున్నామని పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తెలిపారు.ఈమేరకు శుక్రవారం ఉల్లిభద్ర గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలు వారీగా వచ్చే నెల 10 తేదీ వరకు గొర్రెలు మరియు మేకలకు పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది టీకాలు వేయడం జరుగుతుందన్నా రు.మండలంలోని గొర్రెలు, మరియు మేకలు పెంపకం దారులు ఈ అవ కాశం సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ కోరారు.

# జాగృతి సంస్థ 30 వార్షిక మహోత్సవం

## సంస్థ టర్నోవర్ 34.36 కోట్లు




**సబ్బవరం, జూన్ 27, మేజర్‌సూర్య:** శుక్రవారం, సబ్బవరం లో గల జాగృతి సంస్థ 30వ ప్రాతినిధ్య మహాజన సభ సబ్బవరం మండలం, గొట్టివాడ నందు గల బివిఎన్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది.జాగృతి సంస్థ 30 వార్షికాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా, జాగృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత వార్షిక సమావేశ సభకు హాజరైన పాలకవర్గ సభ్యులకు, ప్రతినిధులకు, అధికారులకు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ నాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ జిల్లా అధికారి శ్రీ జి.సమంత్ కుమార్ , అనకాపల్లి జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం.ఎ రహీమ్ విచ్చేశారు, అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం నుండి అసోసియేట్ డైరెక్టర్ ముకుంద రావు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, సంస్కృతిక సాహిత్య కోలాట కార్యక్రమాలతో అద్భుతమైన ప్రదర్శనలతో అలరించారు, తదనంతరం 30వ వార్షిక నివేదికను నాబార్డ్ డిడిఎం శ్రీ సమంత్ కుమార్ చేతులు మీదుగాఆవిష్కరించడమైనది, వార్షిక నివేదికలోని ముఖ్యాంశాలను సభలో సభ్యులకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందర్ప సుజాత సభ్యులకు వివరిస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థలు 22,229 మంది సభ్యులు సంస్థలు ఉన్నారని, సంస్థ టర్నోవర్ - 34.36 కోట్లు, సంస్థలో సభ్యులు దాచుకున్న పొదుపు 30.85 కోట్లు గాను, రికరింగ్ డిపాజిట్లు 1.88 కోట్లు గాను, ఫిక్స్ డిపాజిట్ల కింద 2.51 కోట్లు గాను, సభ్యులు యొక్క షేరుధనం 45.78 లక్షగానూ, సంస్థ నుండి సభ్యులు అప్పులుగా పొందిన మొత్తం 41.27 కోట్లు గాను ఉందని, ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ 19.81 లక్షల నికర లాభం అర్జించిందని సభకు తెలియజేశారు, తదుపరి జాగృతి సంస్థ 30 ఏళ్ల వైభవాన్ని మరియు సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాలు ఎల్ ఈ డి స్క్రీన్ పై వేసి సభ్యులకు వివరించడం అయినది, అంతే కాకుండా రాజమండ్రి వారిచే జాగృతి సంస్థ 30 ఏళ్ల వైభవాన్ని నాటి నుండి నేటి వరకు బుర్రకథ రూపంలో మనస్సుకు హత్తుకునే అద్భుతమైన ప్రదర్శనతో సభలో అందరికీ తెలియజేశారు, అనంతరం జాగృతి సంస్థ సీఈఓ శ్రీ కుమారి కందర్ప లక్ష్మీ నిరజ మౌక్తిక గారు సంస్థ 30 ఏళ్ల అభివృద్ధిని భవిష్యత్ ప్రణాళికను సభలో సభ్యులకు తెలియజేశారు. సంస్థ ఆడిటర్ శ్రీ వి. సుధాకర్ గారు వార్షిక లెక్కలు సభ్యులకు వివరించారు, ఇంకా సభ్యులు అధిక మొత్తంలో సంస్థలో చేరాలని తెలియజేశారు. అనంతరం అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ నుండి ముకుందరావు సంస్థ అన్ని విధాలుగా మా వంతుగా సహకరిస్తుంది అనితెలిపారు. తదుపరి నాబార్డ్ డిడిఎం సమంత్ కుమార్ మాట్లాడుతూ జాగృతి సంస్థ మరింతగా అభివృద్ధికి మేము అన్ని వేళల సహకరిస్తామని , సంస్థ టెక్నాలజీ పరంగా బాగా పనిచేస్తున్నారని మరింత టెక్నాలజీ అభివృద్ధి చేసుకోవాలనితెలియజేశారు, 3 దశాబ్దాలు గడిచిన జాగృతి ప్రస్థానంలో జాగృతి సంస్థ సభ్యులందరికీ పాలకవర్గ సభ్యులు వివిధ రకాల నూతన పథకాలను ఆవిష్కరించి సభ్యులకు అందించడం జరిగింది. పాలకవర్గ సభ్యుల ఎన్నికలో భాగంగా నూతనంగా ముగ్గురు పాలకవర్గ సభ్యులను ఎన్నుకోవడం అయినది, సంస్థ ప్రెసిడెంట్ గా శ్రీ మారేడుబూడి అబద్దం, వైస్ ప్రెసిడెంట్ కోటాన సుజాత , మేనేజింగ్ డైరెక్టర్ గా శ్రీమతి కందర్ప సుజాత గారిని సభ్యులందరూ మహాజన సభ లో ఎన్నుకోవడం అయినది. సభకు హాజరైన పాలకవర్గ సభ్యులను, అధికారులను గౌరవంగాసన్మానించుకోవడం జరిగింది,ఈకార్యక్రమంలోనాబార్డ్ జిల్లా అధికారి జి.సమంత్ కుమార్ , జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎమ్మె రహీమ్ , సంస్థ పాలక వర్గ సభ్యులు, ప్రతినిధులు, వివిధ మండలల నుండి వచ్చిన రైతు కంపెనీల పాలకవర్గ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నవారు.

# రేషన్ సరుకులు పంపిణీ నెలాఖరులోగా పూర్తి చేయాలి



**రావికమతం, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో 65 ఏళ్లు దాటిన వృద్ధులకు జూలై నెలకు సంబంధించి రేషన్ సరుకులు ముందుగానే జూన్ 30 నాటికీ పంపిణీ పూర్తి చేయాలని తాసిల్దార్ ఎస్వీ అంబేద్కర్ ఆదేశించారు. మండలంలో మేడివాడ గ్రామంలో వృద్ధుల ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తున్న కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 65 ఏళ్లు దాటిన రేషన్ కార్డుదారులు 2974 మంది ఉండగా శుక్రవారం సాయంత్రానికి 1168 మందికి మాత్రమే ఇళ్లకు రేషన్ డీలర్లు వెళ్లి రేషన్ సరుకులు అందజేసరన్నారు . సమయం తక్కువగా ఉన్నందున డీలర్లు అందరూ వృద్ధులకు ఈనెల 30 లోగా రేషన్ సరుకులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ టి టి ఈశ్వరరావు, డిపో డీలర్ సింగంశెట్టి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వాహించిన రగ్బీ పోటీలు




**అచ్చుతాపురం, జూన్ 27, మేజర్‌న్యూస్:** రగ్బీ మొదటి ఇంటర్ స్కూల్ కాంపిటేషన్ భోగాపురం ప్లే గ్రౌండ్ లో అనకాపల్లి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలు మొత్తం 18 జట్లు పాల్గొన్నాయి. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి లాలం రాంబాబు కూండ్రపు విమల నాయుడు -అచ్యుతాపురం సర్పంచ్, రెడ్డి చిరంజీవి క్రైట్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూట్స్ కరస్పాండెంట్ , డాక్టర్ జగదీష్ ఏ.కే.పి.ఆర్.ఏ అధ్యక్షులు పాల్గొని పిల్లలకి క్రీడలు ద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలు తెలియజేస్తూ జిల్లా రగ్బీ చంపియన్షిప్ లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పోటీలు హోరా హోరిగా జరిగాయి. ఈ పోటీల్లో బాలికలు విభాగంలో జిల్లా ఛాంపియన్స్ గా వి ఆర్ స్పోర్ట్స్ క్లబ్ నిలవగా , రన్నర్స్ గా అచ్యుత స్కూల్ , మూడవ బహుమతి శ్రీ భవాని విద్యానికేతన్ దక్కించుకుంది. బాలురు విభాగంలో చాంపియన్స్ గా వి ఆర్ స్పోర్ట్స్ క్లబ్ నిలిచింది రెండవ బహుమతి అచ్యుత స్కూల్ , మూడవ బహుమతి క్రైట్స్ జూనియర్ కాలేజ్ దక్కించుకుంది. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన అసోసియేషన్ సభ్యులు రెడ్డి గణేష్ లిక్రైట్స్ స్కూల్ కరస్పాండెంట్ , డాక్టర్ వెంకట్ గారు -ఇషాన్ చిల్డ్రన్ హాస్పిటల్, శ్యాం ప్రసాద్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి అని విధాలుగా సాయాన్ని అందించిన అందరికీ కోచ్ వెంకట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కశింకోట జగన్నాథుడు ఊరేగింపు ప్రారంభం



**కశింకోట, జూన్ 27, మేజర్‌న్యూస్:** కశింకోట మేజర్ పంచాయతీలో రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో, రేజేటి చక్రవర్తి మారుతి, కన్నబాబు ఆధ్వర్యంలో జగన్నాథుని రథయాత్రలో భాగంగా శుక్రవారం స్వామివారి రథయాత్ర ప్రారంభమైంది. రథంపై స్వామివారిని కశింకోట పురవీధులలో ఊరేగించారు. జగనాథ స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి రథయాత్ర కార్యక్రమం వడ్డీ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం నుండి ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు జరిపారు. శనివారం నుండి జగన్నాథ స్వామి వారు భక్తులకు అవతారాలలో దర్శనమిస్తారని రేజేటి మారుతి తెలిపారు.

# మునగపాక మండల తెలుగుదేశం పార్టీ మూడుముక్కలాట



**మునగపాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలం కేంద్రమైన మునగపాక రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ నందు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి దాడి ముసలి నాయుడు అధ్యక్షతన సమావేశం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలంలో తెలుగుదేశం పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసే చర్యలను నాయకులు అందరూ ముక్తకంఠంతో ఖండిస్తూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వంతో ఎన్నో ఇబ్బందులు ఎన్నో కేసులు పెట్టించుకుని గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి గ్రామంలోనూ నాయకులు కార్యకర్తలు ఎంతో కృషి చేసినప్పటికీ ప్రస్తుతం ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకత్వం వాళ్ళందరినీ కాదని పార్టీ అధినాయకత్వం యొక్క మూల సిద్ధాంతాలకు విరుద్ధంగా గ్రామాల్లోనూ మండలంలోని కమిటీలు వేసి పార్టీ యొక్క ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తుందని ఈ విధంగా నాయకులకు కార్యకర్తలకు సంబంధం లేకుండా వాళ్లకు నచ్చిన వాళ్లతో రహస్య కమిటీలు వేసి పార్టీలో వర్గాల్ని ప్రోత్సహించడం ద్వారా వచ్చే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ఫలితాలు రావడానికి నియోజకవర్గ నాయకత్వం పరోక్షంగా చర్యలు తీసుకుంటుందని మరియు ఎప్పటినుంచో పార్టీ ప్రతిష్ట కి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుల్ని కార్యకర్తలని విస్మరించి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల కు విరుద్ధంగా గ్రామాల్లో నాయకుల్ని కార్యకర్తలను సంప్రదించకుండా సమన్వయపర్చకుండా నచ్చిన విధంగా నాయకులకు కార్యకర్తలకు సమక్షంలో కాకుండా పేపర్ ద్వారా కమిటీలు ప్రకటించే సంస్కృతిని తీసుకు రావడం ద్వారా పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితులు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తపరిచారు జరుగుతున్న పరిణామాలను మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి రాష్ట్ర అధ్యక్షుడు కి జిల్లా ఇన్చార్జ్ మంత్రి కి, రాష్ట్రస్థాయి నాయకత్వం దృష్టి తీసుకెళ్లినా వారి ఆదేశాలను సైతం పట్టించుకోకుండా నియోజకవర్గ నాయకత్వం మూర?ంగా ప్రవర్తించి కమిటీలు వేయడం జరిగింది పార్టీ అధిష్ఠానం జరిగిన పరిణామాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నాయకులు కార్యకర్తలు అందరూ ఆవేదన తెలియజేశారు కాబట్టి ఈ నియోజకవర్గంలో ఈ మండలంలో జరుగుతున్న పరిణామాలను పార్టీ అధినేతత్వం దృష్టిలో తీసుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సమావేశానికి వచ్చిన నాయకులు కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారుఈ సమావేశానికి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి దాడి ముసలి నాయుడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు క్లస్టర్ ఇన్చార్జ్ కొర్రపాటి వీర రాజశేఖర్ మొల్లేటి సత్యనారాయణ, పోతిన నాగ శివ, మళ్ళ వెంకు నాయుడు, కాండ్రేగుల నాయుడు,బొడ్డపు సాంబశివ, కర్రి హుస్సేల్ నాయుడు, మల్ల రాజేష్, ఆడారి జనార్దన్, దొడ్డి రమేష్, ఆడారి జెకె నాయుడు, శరగడం యోగి నాగేశ్వరరావు, ఎల్లపు శ్రావణ్,పచ్చి కూర నర్సింగరావు, పోలమర శెట్టి మురళీకృష్ణ మొల్లేటి నారాయణరావు కాండ్రేగుల నూక అప్పారావు గోసాల గోవింద్ పుసర్ల సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాప్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన గ్రట్రెడ్డి



**దేవరాపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, డైరక్టర్ గా పి బి వి ఎస్ ఎన్ రాజు (బుచ్చి రాజు)ల ప్రమాణస్వీకారం శుక్రవారం విజయవాడలో జరిగింది. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత కార్యదర్శి గ్రట్రెడ్డి కొండలరావు (జీకే), చామంతుల సన్యాసిరావు (బాలు )పాల్గొని వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశంస పత్రం అందుకున్న నడుకుదిటి తేజ



**రణస్థలం, జూన్ 28, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని మరియు మెమంటో ను అందుకున్న శ్రీమహాలక్ష్మి యూత్ అధ్యక్షులు నడుకుదిటి తేజ బాబు, అక్టోబర్ 2 గాంధీ జయంతి ని పురస్కరించుకొని రికార్డ్ స్థాయిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించిన తేజబాబు ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్ రావు, పెంకి చైతన్య, ప్రసాదరావు మాస్టర్ తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం డైవర్శన్ పాలిటిక్స్ చేస్తుంది

## ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగంను అమలు చేస్తూ అరాచక పాలనపై తప్ప అభివృద్ధి పైన దృష్టి సారించడం లేదు అని పేర్కొన్నారు



**పాతపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు మరియు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని చేస్తున్న అఘాయత్యాలు, వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి భద్రత విషయంలో హోమ్ మంత్రి వంగళపూడి అనిత చేసిన వ్యాక్యలపై జగన్ భద్రత పై పనికిమాలిన, బాధ్యతారాహిత్యమైన మాటలు మాట్లాడవద్దు. ఆయన ఒక శాసన సభ్యులునే కాదు గౌరవ మాజీ ముఖ్య మంత్రివర్యులు అని గుర్తుపెట్టుకోవాలి. ఒక ప్రతిపక్ష పార్టీ గా మేము ప్రశ్నిస్తూనే ఉంటాం అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటి నుండి రాష్ట్రములో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు, నిరంకుసత్వం, అప్రజాస్వామిక పోకడలపై ద్రుష్టి తప్ప ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం పైన దృష్టి లేదు కూటమి ప్రభుత్వంనకు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలో అమలులో దారునుంగా విఫలం కావడం, ప్రజలు నుండి అగ్రహావేశాలు వెళువెత్తడంతో ఈ ప్రభుత్వం డైవర్శన్ పాలిటిక్స్ కు తెరతీసిందని ఆమె తెలియజేసారు. రాష్ట్రము లో ఇంటింటికి పథకాలు ఇస్తానని చెప్పి చంద్రబాబు గెలిచిన తర్వాత పూర్తిగా రాష్టంలో ప్రతి ఒక్క కుటుంబాన్ని మోసం చేసారు."" బాబు షూరిటీ మోసం గ్యారంటీ ""అన్నాట్లు ఉంది ఈ కూటమి ప్రభుత్వం పాలన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము స్వాతంత్ర్యానంతరం చరిత్రలో ఇటువంటి అరాచక పాలనా, అక్రమ కేసుల బనాయింపు నిరంకుశ పాలన, దుర్మార్గమైన పాలన ఎన్నడూ చూడలేదు అని ఆమె ధ్వజమెత్తారు.

# గేట్‌లో ర్యాంక్ సాధించిన ఆర్జీయూకేటీ విద్యార్థిని శ్వేతశ్రీ



**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** గేట్ - 2025 పరీక్షలో 241వ ర్యాంక్ సాధించి తమ ప్రతిభను చాటిన ఆర్జీయూకేటీ (ట్రిపుల్ ఐటీ) శ్రీకాకుళం సీఎస్ఇ విభాగ విద్యార్థిని కొమరాల శ్వేతశ్రీ ను యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వేత శ్రీ తదుపరి విద్యలో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. శ్వేత శ్రీ పల్నాడు జిల్లా దుగ్గి గ్రామానికి చెందినవారు. గ్రామీణ నేపథ్యంలో పెరిగిన ఈ యువతి తండ్రి ఆదినారాయణ, తల్లి అరుణల ఆనందానికి అవధుల్లేకుండా చేసింది. అభినందన కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, క్యాంపస్ 2 ఇన్‌చార్జ్ సాగర్, అధ్యాపకులు కోడా దిలీప్ కుమార్, నూకేశ్వరరావు, డాక్టర్ రాకోటి శ్రీనివాసరావు, డాక్టర్ గణేష్ మళ్ళా, తేజ కిరణ్, సింహాచలం తదితరులు పాల్గొని శ్వేతశ్రీ ను అభినందించారు.

# రైతుల సుస్థిర భవిష్యత్తు కోసం ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం



**పాతపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** రైతుల సుస్థిర అభివృద్ధికి దోహదపడే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు పాతపట్నం మండలంలో ప్రతి రైతుకు ప్రత్యేక అవగాహన రావాలి అని డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్యనారాయణ తెలిపారు. "ప్రకృతి వ్యవసాయం రైతులకు వ్యయభారం లేని, భవిష్యత్ తరం కోసం భద్రత కలిగించే విధానం. ఇది మట్టిని బలంగా ఉంచుతుంది, నీటి వినియోగాన్ని తగ్గిస్తుంది, అలాగే ఆరోగ్యకరమైన పంటలతో మన కుటుంబాలకు మంచి ఆహారం అందిస్తుంది. దీనివల్ల రైతులు రసాయన ఖర్చుల నుండి విముక్తి పొందగలరు. మన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తృతంగా విరాజిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఘన , ద్రవ జివామృతం, బీజామృతం, పద్ధతులు మరియు పందిరి కూరగాయల సాగు కిచెన్ గార్డెన్, ఏటీఎం మోడల్ మరియు, ఏ గ్రేడ్ వంటి వివిధ పద్ధతులు అంశాలపై రైతులకు వివరించబడింది. చాలా మంది యువ రైతులు, మహిళా సంఘాల సభ్యులు కూడా ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన తీసుకురావాలి అని కోరారు. ఈ ప్రకృతి వ్యవసాయం పద్ధతి ద్వారా రైతులలో ప్రకృతి వ్యవసాయంపై నూతన ఆసక్తి, విశ్వాసం కలిగినదిగా నిర్వాహకులు తెలిపారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి



**పలాస, జూన్ 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణ ఆపాలని,కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి డిమాండ్ చేశారు.పలాస మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం జూలై 9 తేదిన కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపులో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు మండల విద్యాశాఖాధికారి చెరుకుపల్లి సత్యంకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం సంఘం నాయకులు పి.భూదేవి పాత్రో,వై మణమ్మ, బి శశిరేఖ,కృష్ణవేణి,బి శకుంతల,యం అప్పాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేపు ద్విచక్ర వాహనాలు వేలం పాట

**పాతపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎక్సైజ్, ప్రొహిబిషన్ కార్యాలయం వద్ద ఈనెల 28,వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు వేలం పాట ఉంటుందని ఎక్సైజ్ సిఐ కోట కృష్ణారావు తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారు ఆధార్ జిరాక్స్ తో పాటు 500 రూపాయలు చెల్లించి పాటలో పాల్గొనాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన దరకంటే ఎక్కువగా పాడాలని దానితోపాటు 18 శాతం జీఎస్టీ ఉంటుందని సీఐ తెలిపారు.

# రేపు పవర్ కట్

**పాతపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** సాంకేతిక కారణాలవలన గంగువాడ సబ్ స్టేషన్ నిర్వహణలో బాగంగా శనివారం గంగువాడ, తెంబూరు, వెంకటాపురం,బడ్డుమర్రి,లాబర,సింగుపురం,పెద్ద లోగిడి,చిన్న లోగిడి,రట్టిపేట, పెద్దలక్ష్మీపురం,పెద్దసరియాపల్లి, మల్లిపురం, కొయ్యకొండ, బొమ్మిక, ఎస్ జె పురం,కోనంగి,గిట్టంగి, పెడూరు, సన్యాసిరావుపేట, దేవుదళ,కొంచాడపేట,గొందిలోవ గ్రామాలకి ఈనెల 28,న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్కలి జి.శంకరరావు తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యలపై అధికారుల సమక్షంలో తక్షణమే పరిష్కారం

## -ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా అధికారుల సమక్షంలో చర్యలు చేపడతామని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు, స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, శ్రీకాకుళం రూరల్,గార మండల ఆఫీస్ కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

## ఏపీఐసీ భవనములో అధికారులు సమావేశమైన ఎమ్మెల్యే



**అచ్యుతాపురం, జూన్ 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా... అచ్యుతాపురం మండలం ఏపీఐసీ భవనంలో అధికారులు నాయకులు. కృష్ణం పాలెం నిర్వాసితులకు దిబ్బపాలెంలో పునరావాసం సమావేశంలో పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు లాటరీ పద్ధతిలో స్థలాలు కేటాయింపు ఈనెల 30న పరిహారం నిర్వాసితుల ఖాతాలకు జమ: యజమానితో పాటు మేజర్లకు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## కోడూరులో ఆయుర్వేద యోగ శిక్షణ ఉత్సవాల్లో పాల్గొన్న కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలం లో గల కోడూరు గ్రామం లో జరిగిన ఇరవై ఐదవ ఆయుర్వేద, యోగ శిక్షణా సప్తాహం సమానోపోత్సవానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు.ప్రతి నెలా ఆరోగ్యధాత్రి ఆయుర్వేద ఆశ్రమ ప్రాంగణము లో ఉచితముగా ఆవాసము, భోజన సౌకర్యములతో అతి ప్రాచీనమైన యోగ విద్య ను ఆయుర్వేద ఆరోగ్య సూత్రాలను సంస్కృతమునూ నేర్పే ఆవాస ఆరోగ్య శిబిరం ఈ నెల 21వ తేదీ నుండి 27 వ తేదీ వరకు నిర్వహించారు. ఇరవై ఐదవ ఉచిత ఆరోగ్య వర్గం ను నిర్విరామంగా నిర్వహిస్తుండగా శుక్రవారం రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సాధకుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయుర్వేద జీవన విధానము పాటించడం ద్వారా యోగ సాధన ద్వారా స్వస్థ సమాజ నిర్మాణం చేసే ఈ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయం అని అన్నారు. ఆజీవనం అత్యంత ఉత్కృష్ట మైన హఠయోగ సాధన చేసిన యోగాచార్యులు శ్రీ రామ లింగ వెంకట సత్యనారాయణ చే అతి ప్రాచీన మైన అష్టాంగ యోగ సాధన, మరియు ఆయుర్వేద జీవన విధానాన్ని అందరికీ అందించి ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణము ధ్యేయంగా ఉద్యమించిన వైద్య సుందర రాజ పెరుమాళ్ చే నిర్వహించ బడే ఆయుర్వేద శిక్షణా సప్తాహం సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు.నగరాల్లో ఆసుపత్రులు నిర్మించి డబ్బులు సంపాదించే అవకాశం ఉన్నా గ్రామంలో ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించి ఉచితంగా సేవ చేయడం అద్భుతం అని అత్యంత అవసరమని డా సుందర్ రాజ్ పెరుమాళ్ ని కొనియాడారు. ఇలాంటి మరిన్ని గొప్ప పనులు చేయాలని దానికి పూర్తి సహకారం అందిస్తామని వాగ్దానం చేశారు. యువత కు ఉపాధి కల్పించే మూడు నెలల ఉచిత పంచకర్మ శిక్షణ లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ అందించారు. అనంతరం డా సుందర్ రాజ్ పెరుమాళ్ మాట్లాడుతూ స్వస్థ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఉద్యమ స్ఫూర్తి తో ప్రతి నెలా ఈ ఆరోగ్య వర్గములు నిరంతరాయంగా జరుపుతున్నామని, ఏ వైద్యం అవసరం లేకుండా కేవలం ఆయుర్వేద దినచర్య, యోగ సాధన ద్వారా ఎంతోమంది దీర్ఘ కాలిక రోగాలనుండి విముక్తులై వారే కార్య కర్తలు గా ఈ ఉద్యమాన్ని ముందుకు నడుపుతున్నారని అన్నారు. ఈ శిబిరంలో జరిగే ముఖ్య అంశములు విశదంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశ్రమం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..




**చింతపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పై దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఐ సి డి ఎస్., సి డి పి ఓ .,సి హెచ్ శ్రీదేవి అన్నారు. ఈ మేరకు ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా వి మాడుగుల ఐ సి డి ఎస్,సీ డి పి ఓ గా పనిచేస్తున్న ఆమెను చింతపల్లి ప్రాజెక్ట్ కు ఆ శాఖ ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ నేపద్యం లో ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పై అవగాహన చేసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిడిపిఓ గా శ్రీదేవి బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఎసిడిపిఓ రామలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శర్మ, సూపర్వైజర్లు , ఉన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు చింతపల్లి లో సి డి పి ఓ గా పనిచేసిన జి వి రమణి నర్సీపట్నం బదలీ అయ్యారు.

## ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమేత జగన్నాథ్ స్వామివారి రథయాత్ర మహొత్సవం లో భాగంగా రాత్రి ఆలయ మంటపములో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.సుభద్రా బలభద్ర జగన్నాథ్ స్వామివారిని రథంపై అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణులు. పాలకమండ సభ్యులు అధికారులు స్వాగతం పలికారు. స్వామివారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి రథయాత్ర ను ప్రారంభించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ రథయాత్ర గవరపాలెం ఆలయ వద్దనుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా పయనించి గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ మ్మ హాలు వద్దకు చేరుకుంది.డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో సిఐలు టీవీ విజయ్ కుమార్, వెంకటనారాయణ పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ, జిల్లా సహాయ కమిషనర్ సుధారాణి, కార్య నిర్వహణ అధికారి బి మురళీ, ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బోడ్డేడ వెంకట చలపతిరావు, కూటమి నాయకులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిజిటల్ మీటర్లతో సంక్షేమ పథకాలలో కోత విధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోజన



**చింతపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** డిజిటల్ విద్యుత్ మీటర్లతో సంక్షేమ పథకాల రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శుక్రవారం చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డ గ్రామంలో గిరిజన విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు వెళ్లి విద్యుత్ మీటర్ ని, విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై విద్యుత్తు డిజిటల్ మీటర్లు అమ ర్చేందుకు ఒప్పందం చేసుకుందని, అందులో భాగంగానే మన రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఇప్పటికే ఆ మీటర్లు అమర్చారని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ డిజిటల్ మీటర్లతో విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చే అవకాశం ఉందని, దానివల్ల ఇప్పటివరకు పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు రద్దయ్యే అవకాశం లేకపోలేదన్నారు. పేదలు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు 300 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్తు వస్తుందని ఈ డిజిటల్ మీటర్లతో ఆ ఉచిత విద్యుత్తు అవకాశమే ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. 300 యూనిట్లు దాటితే రేషన్ కార్డు, పెన్షన్, రైతు భరోసా, పీఎం కిసాన్, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు రద్దయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అల్లూరి జిల్లాలో డిజిటల్ మీటర్లు అమర్చటానికి యువకులు కావాలని 15 వేల రూపాయల జీతం చెల్లిస్తామని విద్యుత్ శాఖ అధి కారులు ప్రకటిస్తున్నారని, ముందు మండల కేంద్రాలలోని వ్యాపార సముదాయాలలో అమర్చి తర్వాత గృహాలకు అమ ర్చుతారని నమ్మబలుకుతున్నారన్నారు. విద్యుత్ డిజిటల్ మీటర్లలో మొబైల్ కు వాడే చిప్ ఒకటి మీటర్ కి అమరుస్తారని ముందుగానే డబ్బులు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలని, అప్పుడే మీటర్ పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందుకే గృహ విని యోగదారులు విద్యుత్ డిజిటల్ మీటర్ ని వ్యతి రేకించాలని సిపిఎం పార్టీ కోరుతుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, వాము గెడ్డ గ్రామానికి చెందిన గృహిణులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను : తోట వీర సత్యనారాయణ (దొరబాబు)



**కొయ్యూరు, జూన్ 27, మేజర్‌న్యూస్:** రానున్న సంస్థాగత ఎన్నికలు సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం పాడేరు నియోజకవర్గంలో అబ్జర్వర్లను నియమించింది. గత 15 సంవత్సరాలుగా కొయ్యూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇన్చార్జిగా పార్టీకి పనిచేసిన తోట వీర సత్యనారాయణ (దొరబాబు)ను హుకుంపేట మండల అబ్జర్వేటరీగా టిడిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని, పార్టీ తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థాగత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు తమ వంతు కృషి చేస్తానని వాగ్దానం చేశారు. అలాగే పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానం కల్పించి, పార్టీ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తనకు గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల నిరసనను అడ్డుకున్న పోలీసులు



**పలాస, జూన్ 27, మేజర్‌న్యూస్:** పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కాశీబుగ్గ గాంధీ విగ్రహం ఎదుట పలాస కాశీబుగ్గ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనను స్థానిక పోలీసులు అడ్డుకున్నారు.నిరసన,ర్యాలీ చేసేందుకు వీలు లేదని పోలీసులు చెప్పడంతో పోలీసులు, పారిశుధ్య కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది.దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని శాంతి యుతంగా నిరసన చేస్తుంటే పోలీసుల జోక్యం ఎందుకని పారిశుధ్య కార్మికులు మండి పడ్డారు.జిల్లాలో ఎక్కడా లేని విధంగా పోలీసులు,మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి,యూనియన్ నాయకులు సి హెచ్ మురగన్,కె వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని పోలీసు నిబంధనలు పలాసలోనే అమలు చేస్తూ ప్రజల హక్కులను పోలీసులు హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు పోలీసులును పంపించి నిరసన జరగనివ్వకుండా అడ్డుకోవడం దూర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు.బకాయిలు,పి.యఫ్ డబ్బులు కార్మికులకు చెల్లించాలని,చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,పని ముట్లు ఇవ్వాలని,కరోనా సమయంలో పని చేసిన కార్మికులకు 14 నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. బి కూర్మారావు,యం రవి,పి బాలకృష్ణ,కె ఈశ్వరరావు, యస్.తిరుపతి,ఢిల్లీ,ప్రకాష్ ముఖి,యస్ శంకర్,యస్ లక్ష్మి,ఉషా, గులాబీ యస్ రమేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

### పి.డి.యస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్



**పలాస, జూన్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించే ఆలోచనను తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.యస్.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం పలాస పిడియస్ యు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 107, 108 జీవో లను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని,కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తిగా ఉన్న 17 మెడికల్ కళాశాలల పనులు పూర్తి చేయకపోగా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు పూనుకుందని ఆరోపించారు.పబ్లిక్,ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యం విధానాన్ని (పి4) తీసుకొచ్చిందని,మెడికల్ కళాశాలల భూములు 60 సంవత్సరాలకు కార్పొరేటర్ శక్తులకు లీజుకి ఇచ్చే ప్రయత్నాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కళాశాలలు నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిలకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం సరైన నిర్ణయం కాదని ఆయన అన్నారు.వీటిని వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విద్య, వైద్య రంగాలు ప్రైవేటీకరణ వల్ల ఇప్పటికే విద్య మార్కెట్లో అంగడి సరుకుగా మారిందని, చదువుకున్న వాడిది పోయి చదువు కొనుక్కున్న వాడిది విద్య గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకొని 107 ,108 జీవోలు తక్షణమే రద్దు చేయాలని, అసంపూర్తిగా ఉన్న 17 మెడికల్ కళాశాల పనులు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో జులై మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, పవన్ ,సోమేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనకే పరిమితమైన పంచాయతీ..

- ఆగని పందుల స్వైర విహారం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**నరసన్నపేట, జూన్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలో పందుల స్వైరవిహారం పై గ్రామపంచాయతీ చర్యలు చేపడుతుందని, పందుల పెంపకం దారులను హెచ్చరించడం జరిగిందని, పట్టణంలో పందులు సంచరిస్తే కఠిన చర్యలు చేపడతామని, జరీమానాలు విధిస్తామని, మేజర్ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రకటించడం పట్ల పట్టణవాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆ ప్రకటన ఆరోజుకే, మీడియావరకే పరిమితమైందని , పందుల సంచారం పట్టణంలో ఆగలేదని స్థానిక మారుతి నగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీనగర్ ప్రాంతంలో విచ్చలవిడిగా పందులు సంచరిస్తున్నాయని, పందుల సంచారంతో దోమల వ్యాప్తి విపరీతమవుతుందని, పలుమార్లు పంచాయితీ సిబ్బందికి, అధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని మారుతి నగర్, గాంధీనగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ నిర్ణయాలను అమలు చేయడంలో ఆసక్తి కనబరచకపోవడం పట్ల పట్టణ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీ కార్యనిర్వహణలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, పాలతిన్ కవర్లు నిషేధం మూడు రోజులు ముచ్చటగానే మిగిలిపోవడం, నేటి పందుల స్వైర విహారం అలాంటి ప్రకటన గానే మిగిలిపోతుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రకటించిన కార్యాచరణ అమలు చేయాలని, పందుల సంచారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కలిగించాలని మారుతి నగర్ 2వ వీధివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డాక్టర్ సుధాకర్‌కు అభినందనలు



**ఆమదాలవలస, జూన్ 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చాపర సుధాకర్ కు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమించబడినందున ఆముదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు శుక్రవారం సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిత్రులు స్నేహశైలి డాక్టర్ సుధాకర్ కు ఈ పదవి రావడం చాలా ఆనందదాయకం అని ఆయన ఆ పదవికి మరింత వన్నె తెచ్చేలా వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్, లఖినేని నారాయణరావు, సనపల రాజులు, లఖినేని సాయిరాం పేడాడ రమేష్, పంచాది వాసు, సుందరపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాదర్బార్...

### ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం

: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూన్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కత్రివానిపేట క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు ప్రజా దర్బారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వారి సమస్యలను వివరిస్తున్నారు. సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంటనే అధికారులతో చరవాణిలో మాట్లాడుతూ పరిష్కార మార్గాలు చూపుతున్నారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన శాసనసభ్యుల చర్యలపై ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వివిధ సమస్యలు పరిష్కారవేదికగా ప్రతిరోజు ప్రజాదర్బార్ నిర్వహించడంతో క్యాంపు కార్యాలయం జనాలతో నిండిపోతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బారును కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు..

## స్థలం పరిశీలించిన ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు



**సంతబొమ్మాలి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలం నౌపడ పరిసర ప్రాంతాల్లోని సాల్ట్ భూములను ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి తో కలిసి శుక్రవారం పరిశీలించారు. స్థలంతో పాటు నీరు, విద్యుత్, రోడ్డు ,రైల్వే సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ 90 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టడానికి ఏగ్జిబిన్ కంపెనీ ప్రతినిధులు స్థల పరిశీలనతో పాటు ఇతర సౌకర్యాలను పరిశీలించడానికి వచ్చారని తెలిపారు. పాలిమర్స్ ,పెట్రో కెమికల్ కంపెనీలు పెట్టడానికి అనువైన స్థలాలను పరిశీలిస్తున్నారని అన్నారు.

## చేసిన సేవలు గుర్తింపునిస్తాయి




**ఆమదాలవలస, జూన్ 27, మేజర్‌న్యూస్:** స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ఆ సంస్థలకు గుర్తింపునిస్తాయని రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కృత్విక్ ఫౌండేషన్ అధ్యక్షులు చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను)కు రెడ్ క్రాస్ సొసైటీ వారు శుక్రవారం అవార్డు అందించారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా మరింత సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అవార్డు గ్రహీత చిగురుపల్లి వెంకటేష్ కు పలువురు ప్రసంసించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గా శ్రీనివాస్, నూక సన్యాసిరావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యారాడలో అనధికారంగా ఆసీలు వసూళ్లు



**గాజువాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 64 వార్డు లో ఉన్న యారాడ తీరంలో అనధికారంగా ఆసీలు వసూలు చేస్తున్నారని అది పర్యాటక ప్రాంతం అని జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్ లు శుక్రవారం విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. మునుపెన్నడు యారాడ తీరంలో ఆసీలు వసూళ్లు చేసే తీరు లేదని, ఇప్పుడు కొత్త ఆచారాన్ని తీసుకు వచ్చి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని వివరించారు. యారాడ తీరం కు ఎంతో మంది పర్యాటకులు వస్తుంటారని వారిదగ్గర నుండి పార్కింగ్ డబ్బులు వసూలు చేయడం సరియైనది కాదని వివరించారు. ఈ అక్రమ వసూలు వెంటనే ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్పొరేటర్ లు పల్లా శ్రీనివాసరావు, పీతల మూర్తి, మొల్లి ముత్యాలనాయుడు తది తరులు ఉన్నారు. అక్రమ ఆసీలు వెంటనే నిలిపి వేయాలి .. మేయర్ పీలా శ్రీనివాసరావు కార్పొరేటర్ లు ఇచ్చిన పిర్యాదు పై స్పందించిన మేయర్ పీలా శ్రీనివాసరావు అక్రమ ఆసీలు వెంటనే నిలిపి వేయాలి అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యాటక ప్రాంతాల్లో ఆసీలు వసూళ్లు చేయడం అనధికారం అని అన్నారు. జోనల్ కమిషనర్ తో విజిట్ చేయిస్తామని అని ఆయన తెలిపారు.

## జీవీయేంసి అన్ని జోన్‌లలో మంచి నీటి సరఫరాకు తీవ్ర అంతరాయము



**గాజువాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేయుచున్న పొరుగు సేవల సిబ్బందికి పెరిగిన వేతనాల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచినీటి సేవల విభాగం పొరుగు సేవల సిబ్బంది శుక్రవారం తెల్లవారుజాము నుంచి నిరవధిక సమ్మెలోకి దిగారు. ఈ సమ్మెతో నగరం లోని అన్ని ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గాజువాక కేబీఆర్ వాటర్ ప్లాంట్, విలీన గ్రామాలకు సంబంధించి అగనంపూడి, 1 ఎం జి డి కార్మికులు శుక్రవారం తెల్లవారుజాము నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. సి ఆర్ నెంబర్ 845 / 11.12.2024 ప్రకారం పెరిగిన వేతనాల బిల్లు పెట్టి మళ్ళీ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో ఈనెల 11న టూల్ డౌన్ కార్యక్రమము చేపట్టమన్నారు. చర్చల సందర్భంగా జివిఎంసి ఉన్నతాధికారులు 15 రోజుల్లో కొత్త జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెలోకి దిగామని, ప్రజలు తమకు సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి- మంత్రి రాజ శేఖర్



**ఉక్కు నగరం, గాజువాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తా యని ఐ.ఎన్.టి.యు. సి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ఈ నెల 30 న ఉద్యోగ విరమణ చేయనున్న ఇన్స్టుమెంటేషన్ విభాగం ఉద్యోగి ఆత్మీయ సత్కార కార్యక్రమం శుక్ర వారం బ్లాస్ట్ ఫర్నేస్ – 2 లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మంత్రి రాజ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉక్కు ఇన్స్టుమెంటేషన్ విభాగం లో మూడు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహించి ఈనెల లో ఉద్యోగ విరమణ చేయనున్న ఎం.ఆర్ .నాగేశ్వర రావు ఉక్కు ప్రగతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. నాగేశ్వర్ రావు ఉక్కు లో విధులు నిర్వహిస్తూ రాష్ట్రీయ విశ్వ కర్మ పురస్కారం అందుకోవడం అభినందనీయం అని అన్నారు . ఉక్కు లో విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయమని అన్నారు . ఈ కార్యక్రమం లో నాగేశ్వర రావు ను ఉద్యోగులు , కార్మిక సంఘాల నాయకులు జ్ఞాపిక , శాలువా , పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్టీల్ ఐ.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు పి.వి రమణ మూర్తి , వై.వి.రమణ ,పెద్దా డ నాగేశ్వర రావు , శ్రీని వాస్ , హనుమంతరావు ,ప్రసాద్ , గంట్యాడ గురు మూర్తి పాల్గొన్నారు .

## బ్లాస్ట్ ఫర్నేస్ –3 పున ప్రారంభం



**ఉక్కు నగరం, గాజువాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం బ్లాస్ట్ ఫర్నేస్ –3 పున ప్రారంభమయ్యింది . గత కొన్నాళ్లుగా నిలిచి పోయిన ఈ విభాగాన్ని ఉక్కు శాఖ జాయింట్ సెక్రటరీ దయా నిదాన్ పాండే తో పాటు స్టీల్ ప్లాంట్ ఇన్చార్జి సి.ఎం.డి ఏ.కె సక్సేనా శుక్రవారం పున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి. ఎఫ్ –3 పున ప్రారంభం తో ఇప్పుడున్న రెండ్ బ్లాస్ట్ ఫర్నేస్ లతో కలిపి రోజుకు 21 వేల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఇప్పటికే మార్చి నుంచి మే నెల వరకు ఆపరేషనల్ ప్రాఫిట్ రావడం తో ఇప్పటి నుంచి నికర లాభాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేసారు.

## థైరాయిడ్ వ్యాధి నుంచి కళ్ళను కాపాడుకోండి

**– ఎల్ వి ప్రసాద్ వైద్య నిపుణురాలు లావణ్య**



**ఆరిలోవ, జూన్ 27, మేజర్‌న్యూస్:** థైరాయిడ్ అనగానే జుట్టు రాలడం, శరీర బరువుకు సంబంధించిన సమస్యలు మెదులుతాయి. ఈ వ్యాధి మన కంటిని ప్రభావితం చేస్తుంది. మనకు అంతగా తెలీదు.థైరాయిడ్ కంటి వ్యాధి అనేది థైరాయిడ్ గ్రంథులు సరిగ్గా పనిచేయని వారిలో కనిపించే ఒక రుగ్మత, దీని కారణంగా కళ్ళ రూపంలోనూ, పనితీరులోనూ పెద్దగా మార్పులు రావచ్చు హైపర్ థైరాయిడిజం ఉన్నవారిలో ఇది సర్వసాధారణం. థైరాయిడ్ స్థాయిలు పూర్తిగా సాధారణంగా ఉన్నప్పుడు ఇది సంభవించే అవకాశం ఉంది.థైరాయిడ్ కంటి వ్యాధి వల్ల కలిగే సౌందర్యాత్మక సమస్యలను పరిష్కరించడానికి, కళ్ళకు మరింత సహజమైన రూపాన్ని పునరుద్ధరించడానికి అనేక శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సకాలం లో జాగ్రత్త తీసుకుంటే, థైరాయిడ్ కంటి వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కొ నవచ్చు, దృష్టిని, కంటి రూపాన్ని కాపాడుకోవచ్చు అని ఎల్వి ప్రసాద్ వైద్య నిపుణులు లావణ్య మద్ది అన్నారు. అందరూ ఈ రంగుల ప్రపంచాన్ని చూడాలి అనే ఆశయం తో, ప్రజా ప్రయో జనం కోసం ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ పేర్కొన్నది.

## బిఎఫ్ 3 ప్రారంభంతో ఉక్కు పురోగతి



**గాజువాక, జూన్ 27, మేజర్‌న్యూస్:** స్టీల్ ప్లాంటు లో ఉన్న లూబ్రికేషన్ అండ్ హైడ్రాలిక్స్ డిపార్ట్మెంటును పి ఈఎం డిపార్ట్మెంట్లో ఈ మధ్యకాలంలో విలీనం చేయడం జరిగింది. ఆ సందర్భంలో ఎల్ & హెచ్ కార్మికులు పీ ఈఎం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి అయినటువంటి టి.కె రాయ్ ని కలసి రెండింటిని కలపటం వలన వర్క్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడు వరకు ఉన్న సమస్యల మీద చర్చించడం జరిగింది. టి.కె రాయ్ మాట్లాడుతూ రెండు డిపార్ట్మెంట్ లు ఒకటైన సందర్భముగా ఎవరి వర్క్ వారిదేనని ప్లాంటు కష్ట పరిస్థితుల్లో మనం అందరం కలిసి ప్లాంట్ ను నిలబెట్టాలని తద్వారా ప్లాంటు ఉత్పత్తిని మెరుగుపరిచే విధంగా క్రమశిక్షణగా కార్మికులు తమ విధులు నిర్వహించాలని కోరారు. బియప్ 3 ప్రారంభ సందర్భంగా ప్లాంట్ పురోగతి సాధిస్తుందని తద్వారా కార్మిక సమస్యలు త్వరలో పరిష్కరించబడతాయని ఆశా భావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డీజీఎం కమల్ , ఎస్ మోహన్ బాబు, వై శ్రీనివాసరావు, ఆనంద్, సుబ్రహ్మణ్యం, బల్ల శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఎస్ ఆర్ కె రాజు, అప్పారావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**భీమునిపట్నం, జూన్ 28, మేజర్‌న్యూస్:** భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి జార?ండ్ ఐ. జి.క్రాంతికుమార్, ఐపీఎస్ గత కొన్ని సంవత్సరాలుగా భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్రాంతి కుమార్ తల్లి వెంకటరత్నం చేతులమీదుగా ప్రథమ స్థానంలో నిలిచిన వి. సత్య అలేఖ్యకు పదివేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పి. సంజనకు ఐదువేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన షణ్ముఖ రెడ్డికి మూడు వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి, ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) సభ్యుడు, విదేశాల్లో కార్పొరేట్ సంస్థ సి ఇ ఓ గా స్థిరపడిన మంథా శ్రీధర్ తన తల్లి గారైన స్వర్గీయ మంతా అన్నపూర్ణ పేరు మీద ఉన్నత పాఠశాల లోని వేదికను మరమ్మత్తులు చేయించారు. దానిని కూడా ఈ రోజు ఫాబ్ సభ్యులు పాల్గొనగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన పాఠశాల శత వసంతాల కమిటీ కోఆర్డినేటర్ మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివి ఎందరో ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఆ స్ఫూర్తిని ప్రస్తుత తరం కూడా కొనసాగించాలని, ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పాఠశాలను, గురువులను గుర్తుంచుకోవాలని అన్నారు. ఫాబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకున్న మంథా శ్రీధర్ ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్నారని, తన తల్లి పేరు మీద వేదికను బాగు చేయించడం జరిగిందని, అలాగే ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) తరపున పాఠశాల లైబ్రరీలో విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు చేయించడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నగంటి రమణ మాట్లాడుతూ క్రాంతి కుమార్ ఐపిఎస్, మహీధర్ ఐఆర్ఎస్ ఇప్పుడు కూడా పాఠశాల అభివృద్ధి కోసమే ఆలోచిస్తారని వారు మన స్కూల్ విద్యార్థులు కావడం ఎంతో అదృష్టమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో శతాబ్ది ఉత్సవాల కమిటీ సభ్యులు కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు, కోశాధికారి పూసర్ల శ్రీనివాసరావు, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) సభ్యులు కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, గుగ్గిళ్ళ సాయి, కట్టమూరి అశోక్, కట్టమూరి రమణరావు, విజ్జపు సత్యనారాయణ, కె. నరేంద్ర కుమార్, మారోజు గోపి, చుండూరి సూర్యనారాయణ మూర్తి, స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ అధ్యక్షుడు రాజేటి బసవ కృష్ణ మూర్తి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి విక్రయదారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వానికి దరఖాస్తులు స్వీకరణ

**భీమునిపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** వీధి విక్రయదారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వం కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జోన్– 1 భీమిలి జోనల్ కమిషనర్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. వీధి విక్రయదారుల చట్టం 2014 జీవో నెంబర్ 137 ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వీధివిక్రయ దారుల నగర కమిటీలో నలుగురు అనధికార సభ్యులను వివిధ వ్యాపార వృత్తికి చెందినవారు మరియు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ (NGO)–1, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఎంపిక/నామినేషన్ విధానం ద్వారా 3 సంవత్సరాల కాల పరిమితి గల కమిటీని ఎంపిక చేయుటకు స్ట్రీట్ వెండర్ అసోసియేషన్స్, మార్కెట్ అండ్ ట్రేడ్ అసోసియేషన్, రిజిస్టర్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ లైక్ టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్, నివాసిత సంక్షేమ సంఘం నుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైనదనిఈ దరఖాస్తులను నోటిఫికేషన్ ఇచ్చిన 02 రోజులలో రిజిస్టర్ పోస్టు ద్వారా గాని నేరుగా యు సి డి విభాగం జోన్–1 భీమిలీ జీవీఎంసీ కార్యాలయము నందు గల డ్రాప్ట్ బాక్స్ లో తేదీ జూన్ జూన్ 28, 2025 న సాయంత్రం 5 గంటలు లోగా దాఖలు చేయవలెనన్నారు. దరఖాస్తు నమూనా ఇతర వివరాలు జీవీఎంసీ జోన్–1 భీమిలి కార్యాలయంలో యుసీడీ విభాగం నందు పొందవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయం పని దినాలలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ (యు.సి.డి) విభాగం వారిని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభమైన జగన్నాథ రథయాత్ర



**కోటబొమ్మాళి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోగల హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు వేదపండితులు, ఆలయ పురోహితులు బంకుపల్లి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ రథయాత్ర గ్రామంలో అన్ని వీధుల్లో భక్తులకు స్వామి వారు దర్శనమించారు. అలాగే ఈ రథయాత్రలో గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథయాత్ర ఉత్సవాలు మంగళవారం నుంచి ఐదురోజులు పాటు నిర్వహించటం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటి సభ్యులు పూజారి సత్యన్నారాయణతో పాటు పలువురు తెలిపారు.

## ఐవీఆర్ఎస్‌పై ఇంటింట సర్వే



**కోటబొమ్మాళి, జూన్ 27, మేజర్‌న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో ఐవీఆర్ఎస్ సర్వే ఇంటింట కార్యదర్శిల ద్వారా నిర్వహిస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో జె. ఆనందరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని రేగులపాడు, సౌడాం పంచాయతీలలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పారిశుధ్య కార్మికులు గ్రామంలో వారి పని చేస్తున్నది, లేనిది అన్న విషయాన్ని ఇంటింటికి వెళ్ళి తెలుసుకుంటున్నారు. ఐవీఆర్ఎస్ నుంచి ఏదైన సమాచారం వస్తే తప్పని సరిగా సమాధానాలు చెప్పాలని ఆయన తెలిపారు. ప్రతీరోజు ఉదయం 6 నుంచి 8గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుం దని, ప్రభుత్వం నిర్దేశించిన ఈ కార్యక్రమాన్ని ఎలాంటి అలసత్వం వహించ కుండా కార్యదర్శులు చిత్తశుద్ధితో చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాస్కరరావు, పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 150 జన జాతీయ గౌరవ వర్ష వేడుకలు



**టెక్కలి, జూన్ 27, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ధర్తి అబిజన్ భగిదరి అభియాన్ యోజన పథకం కింద 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశం గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో దాంట్లో భాగంగా గిరిజనులు భాగస్వాములు చేస్తూ గిరిజనులకు సంక్షేమం మరియు అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా 80,000 రూ,కోట్లు రిలీజ్ చేయడం జరిగింది ఈరోజు దీనిపైన టెక్కలి నియోజకవర్గం మేఘవరం పంచాయతీ జీడిపేట గ్రామంలో ఐటీడీఏ ఉన్నతాధికారులు ఏటిడబ్ల్యూఓ ,టెక్కలి ఎంపిడిఓ వివిధ శాఖలకు సంబంధించినటువంటి సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొని ప్రజల నుండి సమస్యల పై వినతులు స్వీకరించి తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులైనటువంటి టెక్కలి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, నియోజకవర్గ కోటికన్వీనర్ నడిపూరు లక్ష్మీనారాయణ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి మండల వీఆర్ఏల నూతన కమిటీ ఎన్నిక



**టెక్కలి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో రెవెన్యూశాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. వీఆర్ఏల సంఘ అధ్యక్షుడిగా కె.సత్యనారాయణ, కార్యదర్శిగా పీ.సాయికుమార్, ఉపాధ్యక్షుడుగా బీ.జగ్గారావు, సహాయ కార్యదర్శిగా వై.రామచంద్రరావు, కోశాధికారిగా కె.రూపావతి ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా జైలును సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి



**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా జిల్లా ఆంపోలు ప్రధాన జైలును సందర్శించారు. ఖైదీలతో ముచ్చటించిన న్యాయమూర్తి వారి అభ్యంతరాలు, సమస్యలు, బెయిల్ పిటిషన్ల పురోగతిపై సమీక్షించారు. ఇప్పటి వరకు బెయిల్ కోసం దరఖాస్తు చేసిన ఖైదీల వివరాలను సేకరించారు. జైలు భద్రత, ఆహార పద్ధతులు, పరిశుభ్రతపై స్వయంగా సమీక్ష చేపట్టి జైలు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం నరసన్నపేట సబ్ జైలును కూడా సందర్శించిన న్యాయమూర్తి అక్కడి ఖైదీలను పరామర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జైలు సూపరింటెండెంట్ దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం..

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**జలుమూరు, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు పంచాయితీల్లో ఏడాది కాలములో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, ఉమ్మడి కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం పేర్కొన్నారు. పంచాయతీలకు సంబంధించిన గ్రామాలలో నిర్మించిన పక్కా రహదారులును శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు.ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన పథకాలను గురించి వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్ పెట్టి ప్రజలను సేకరించిన ఫిర్యాదులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎంపీపీ వాన గోపి, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, అధికారులు ఎమ్మార్వో జే రామారావు, ఎంపీడీవో కే అప్పలనాయుడు, మండల ఇంజనీర్ శ్రీధర్, ఆయా శాఖలకు సంబంధించిన డీలు ఏఈలు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, సారవకోట టిడిపి అధ్యక్షులు కత్తెర వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ,వెంకట్రావు, శ్రీనివాసరావు, అప్పలనాయుడు, సర్పంచులు పంచి రెడ్డి రామచంద్ర రావు, దుంగ స్వామి బాబు, బగ్గు గోవిందరావు, తమన్న గారు సతీష్ వివిధ నాయకులు పాల్గొన్నారు.మహిళా ప్రతినిధులు బగ్గు అర్చన గురుబిల్లి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ ద్వారా విస్తృత సేవలు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, జూన్ 27, మేజర్‌న్యూస్:** జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం, అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ప్రకృతి విపత్తుల సమయంలో సంభవించిన రెడ్ క్రాస్ సేవలందిస్తుందన్నారు. గత యేదాది విజయవాడలో వచ్చిన వరదల సమయంలో రెండు ట్రక్కుల వివిధ వస్తువులు పంపించి అక్కడి ప్రజలను ఆదుకున్నట్లు గుర్తుచేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తం సేకరించి అవసరమైన వారికి అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో తలసేమియా ఉన్న 28 మందిని గుర్తించి వారికి రక్తం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ఉన్నట్లు పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ఈ యేదాది జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చెప్పారు. సియస్ఆర్ ఫండ్స్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర రెడ్ క్రాస్ ద్వారా వచ్చే నెల 9వ తేదీన జిల్లా కలెక్టర్ అవార్డు అందుకోనున్నట్లు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహనరావు వెల్లడించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సంవత్సరంలో చేసిన సేవలు గూర్చి ఆయన వివరించారు. రక్తం దానానికి సహకరించిన వివిధ స్వచ్ఛంద సంస్థలు, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు మెమెంటోలతో సన్మానించారు. ముందుగా యేదాదిలో చేసిన సేవలు, రక్త సేకరణకు సంబంధించి ఫోటో ప్రదర్శనను తిలకించారు. రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ జూనాంట్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంవత్సరంలో చేసిన కార్యక్రమాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. రెడ్ క్రాస్ సొసైటీ పై ప్రతిజ్ఞ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి. జగన్ మోహన్ రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కె. సుధీర్, ట్రెజరర్ కె. దుర్గారావు, ఎజిఎం పరిశీలకులు పార్వతీపురం మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎం. శ్రీరాములు, పెంకి చైతన్య కుమార్, కె. సత్యనారాయణ, ఆర్ట్స్ సంస్థ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు యోగా కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు యోగాంధ్ర నిర్వహించిన ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ జగదీష్, డాక్టర్ ఉత్తమ్ రాజు, డాక్టర్ సునీల్, డాక్టర్ మోహన్ రావు, జె. చంద్రశేఖర్, ఆయుష్ సిబ్బంది, ఇన్స్ట్రక్టర్లు పాండ్రంకి మురళీకృష్ణ, తంగి స్వాతి, తదితరులకు సర్టిఫికేట్, మెడల్స్ తో సత్కరించారు. సన్మానించిన వారిలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి. జగన్మోహన్ రావు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పి. రజనీకాంత్, ఆర్ట్స్ సంస్థ సన్యాసిరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు, కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్ రావు, డాక్టర్ సింధూర, తదితరులు పాల్గొన్నారు.

## 29న ఊడికలపాడులో సత్సంగసమావేశం

**కోటబొమ్మాళి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలం ఊడికలపాడు గ్రామ శ్రీరామమందిర ప్రాంగణంలో ఈనెల 29వ తేదీన సత్సంగ సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సత్సంగ సమావేశానికి ముఖ్య అతిథిగా కాకినాడ శ్రీగీతాశ్రమంకు చెందిన దివ్యానంద సరస్వతి స్వామి హాజరవుతాయని, సత్సంగ సమావేశంలో పాల్గొన్న భక్తులకు చిట్టి మురళి, సంధ్యారాణి, గురివెల్లి అప్పమ్మల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డి. పి. ఓ ను కలిసిన జనసేన, టీడీపి నాయకులు



**భీమునిపట్నం, జూన్ 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్ పద్మనాభం మండలం పర్యటన ముగించుకుని భీమిలి మండలం రేఖవాణిపాలెం పంచాయితీలో భీమిలి మండల పర్యటనలో ఉన్న సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ భీమిలి మండల ప్రెసిడెంట్ నక్క. శ్రీధర్ మరియు మండల జనసేన పార్టీ నాయకులు రేఖవానిపాలెం పంచాయితీ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ యర బాల ఆనంద్,పంచాయితీ సర్పంచ్ సమ్మిడి శ్రీను మర్యాదపూర్వకంగా కలవ డం జరిగింది. భీమిలి మండల అభివృద్ధికి జనసేన పార్టీ తరుపున అన్ని విధాలా ప్రభుత్వ అధికారుల తరుపున పంచాయితీ జనసేన పార్టీ గ్రామ స్థాయి నాయకులకు ప్రభుత్వ అధికారుల సహకారం కూడా ఉండాలి అని డిపిఓని కోరడం జరిగింది. ఆయన దానికి తప్పకుండా సామాన్య ప్రజలకు అన్ని విధాల ప్రభుత్వ అధికారుల పూర్తి సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల విస్తరణ అధికారి కనకల రమేష్ నాయుడు, పంచాయితీ సెక్రటరీ, నాయకులు పాల్గొనడం జరిగింది.

## జోన్ 2 పరిధిలో నిలిచిపోయిన మంచినీటి సరఫరా



**మధురవాడ, జూన్ 27, మేజర్‌న్యూస్:** విశాఖలో శుక్రవారం మంచినీటి సరఫరా మధురవాడ ప్రాంతలో నిలిచిపోయింది. మంచినీటి సరఫరా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెలోకి దిగారు. శుక్రవారం ఉదయం ఎండాడలో ఉన్న మంచినీటి సరఫరా రిజర్వ్వాయిర్ వద్ద మంచినీటి సరఫరా ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. గత కొద్ది నెలలుగా జీతాలు చెల్లించటం లేదని ఆందోళన నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు పిలుపుతో కార్మికులు శు క్రవారం నుండి సమ్మెకు సిద్ధమైనట్లు తెలిపారు. రాతపూర్వకంగా ఇస్తేనే హాజరవుతామంటూ డిమాండ్ చేస్తున్నారు. జీవీఎంసీ పరిధిలో జిల్లా వ్యాప్తంగా సుమారు 1250 మంది సమ్మెలో పాల్గొం టున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు మంచినీటికి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మా సమ్మె ఉద్రితం కాకుండా అధికా రులు చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎండాడ జోన్ మంచినీటి సరఫరా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐదుగురి జీవితాలకు కొత్త వెలుగులు నింపిన యువకుడు

**- లివర్, కిడ్నీలు, కళ్ళు అవయవాల దానం**

**-పెయింటింగ్ వేస్తూ జారిపడిన 22 ఏళ్ల పరుశురాం**

**-పరుశురాం పార్థీవ దేహానికి ఘన వీడ్కోలు పలికిన విమ్స్ వైద్యులు, సిబ్బంది**



**ఆరిలోవ, జూన్ 27, మేజర్‌న్యూస్:** కులవృత్తిని వద్దు అనుకున్నాడు.. తన సోదరుడు చేసే పని చూసి తాను కూడా అదే పనికి వెళ్లడం ప్రారంభించాడు. ఎంతో ఇష్టంగా చేస్తున్న పని అతని పాలిట యమపాశంలా తయారయ్యింది. అనుకోని ప్రమాదంలో ఆ కుటుంబానికి ఆ యువకుడు దూరమయ్యాడు. ఇప్పుడిప్పుడే కుటుంబానికి అండగా నిలుస్తున్న కుమారుడిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా ఆ కుటుంబం మంచమనసు ఉన్న కుటుంబం అని నిరూపించింది.. కుమారుడి అవయవాలను దానం చేసి మరో ఐదు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు. బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి రెండు కిడ్నీలు, లివర్, రెండు కళ్లను దానం చేసి అందరి చేత అభినందనలు పొందుతున్నారు..విశాఖ జిల్లా భీమిలికి చెందిన మత్స్యకారు కుటుంబమైన ఎన్ ధనరాజు లక్ష్మీ దంపతులకు ఇద్దరు పిల్లలు అందులో చిన్నవాడైన పరుశురాం (22). తన ఇష్టంగా ఎంచుకున్న వృత్తి పెయింటింగ్ కోసం బుధవారం గాయత్రి హాస్పిటల్ వెనకవైపు ఉన్న ఒక అపార్ట్మెంట్ లో పెయింటింగ్ వేయడానికి మరో వ్యక్తితో కలిసి వెళ్లాడు. పరుశురాం రెండో అంతస్తులోని బాల్కనీలో డ్రం పై నిలుచొని పెయింటింగ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. దీనితో మరో వ్యక్తి పరుశరాం ను దగ్గర లో ఉన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరుశురాం ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించకపోవడంతో గురువారం సాయంత్రం విమ్స్ ఆస్పత్రికి తరలించారు.. విమ్స్ వైద్యులు పరుశురాం కోరుకునేందుకు చాలా శ్రమించినప్పటికీ ఫలితం రాలేదు. దీనితో బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్య బృందం ప్రకటించింది. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని వైద్య బృందం జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన అవయవాలు స్వీకరించేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఆ యువకుడి శరీరంలోని అవయవాలు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకున్నారు. పరశురాం నుంచి శుక్రవారం ఉదయం రెండు కిడ్నీలు, లివర్, రెండు కళ్లను స్వీకరించి జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం వేరు వేరు ఆసుపత్రికి తరలించారు. పరుశురాం పార్థీవ దేహానికి విమ్స్ ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ముందుగా జీవన్ దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు పరుశురాం పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అంతక్రియల నిమిత్తం 10 వేల రూపాయలను జీవన్ దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తల్లిదండ్రులకు అందజేశారు. పరుశురాం కుటుంబంలో లాగా అందరూ అపోహలు వీడి అవయవ దానానికి ముందుకు రావాలి అని జీవన్ దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు కోరారు.

## వచ్చే నెల 9న కార్మికుల సమ్మె



**అరకులోయ, జూన్ 27, మేజర్‌న్యూస్:** తమ న్యాయపరమైన కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేస్తున్న గిరిజన కార్మికులు సమ్మె సైరన్ మోగిస్తున్నారు.దేశ,రాష్ట్ర, జిల్లా స్థాయిల కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కార్మిక లోకం సమ్మె బాట పడుతున్న నేపథ్యంలో గిరిజన కార్మికులు సైతం సమ్మెకు సై అంటున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో సమస్యల సాధన కోసం గిరిజన కార్మికులు సమ్మెకు దిగుతున్నారు.వచ్చే నెల 9వ తేదీన సమ్మె చేపడుతున్నట్టు ఈ ప్రాంతంలో కార్మిక సంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు నేతృత్వంలో గిరిజన కార్మికులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సమ్మెకు సంబంధించిన నోటీసులను అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక జిసిసి సభ్యుల తయారీ కేంద్రం ఎదుట అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు జె.భగత్ రామ్, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాడిరాజు, జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వై. సింహాద్రి విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ వచ్చేనెల 9వ తేదీన చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన పని గంటలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన సంస్కృతి మ్యూజియం,పద్మాపురం, కొత్తవలస ఉద్యానవన కేంద్రాలు,కొత్తపల్లి,చాపరాయి జలపాతాలు,జిసిసి సభ్యుల తయారీ కేంద్రం తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజన కార్మికులు సమ్మెబాటపడుతున్నట్టు నాయకులు ఉమామహేశ్వర రావు,భగత్ రాం,దాడి రాజు, సింహాద్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిసిసి సోప్ యూనిట్, ఐ టి డి ఏ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ,రామచందర్, దాసుబాబు,సత్య రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తా



**చింతపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తానని వ్యవసాయ సహాయ సంచాలకులు బి వి తిరుమల రావు అన్నారు.. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా చింతపల్లి సబ్ డివిజన్ లో విధులు నిర్వహిస్తున్న సహాయ సంచాలకురాలు కంఠా జాహ్నవి బదిలీ కావడంతో ఆ స్థానా న్ని భర్తీ చేయడంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో విధులు నిర్వహిస్తున్న బీ వి తిరుమలరావు ను ప్రభుత్వం చింతపల్లి వ్యవసాయ సహాయ సంచాలకునిగా నియ మించింది. దీంతో శుక్రవారం ఆయన చింతపల్లి వ్యవసాయ సహాయ సంచాలకుని(ఏ డి)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అనేక పథకాలను రైతులకు చేరువ చేసేందుకు, తద్వారా వ్యవసాయం తో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి తో పాటు సహాయ, సహకారాలు అందిస్తాన న్నారు. జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా, వరి,రాగి, వేరుశనగ తదితర పంటలపై నమూనా, వ్యవసాయ యాంత్రీ కరణ, పంట రుణాలు, డిజిటల్ క్రాఫ్ సర్వే, అన్నదాత సుఖీభవ, "ప్రధానమంత్రి జుగా" లో భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు వ్యవసాయ అభివృద్ధి నిమిత్తం సూక్ష్మ పోషక ఎరువులు, యంత్ర పరికరాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ, శీతల గిడ్డంగుల సౌకర్యార్థం 90 శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. అదే క్రమంలో సబ్ డివిజన్ పరిధిలో (చింతపల్లి, జికే వీధి, కొయ్యూరు) వరి, రాగి, కొర్ర, రాజ్మా, వేరుశనగ, పసుపు తదితర పంటలతో పాటు ఈ ప్రాంతానికి అనువైన మరిన్ని పంటలను రైతులకు పరిచయం చేసి వాటి ద్వారా రైతులు సాగు విస్తీర్ణాన్ని పెంచుకునేందుకు, తద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. చింతపల్లి, జీకే వీధి మండలాల వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ కె.వి రమణ, ల్యాబ్ ఏ ఈ ఓ జి రాజారావు, వ్యవసాయ, ఉద్యాన శాఖల సహాయకులు, ఎరువుల డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అచ్చంనాయుడును కలిసిన టిటిడి ఎస్‌టి సభ్యులు



**గరుగుబిల్లి, జూన్ 27, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు మరియు పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడును శుక్రవారం తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు కలిశారు.ఈసందర్భంగా వచ్చే నెల 31వ తేదీన జరగనున్న వాన ప్రస్తా శ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడును టి టి డి ఎస్ టి సభ్యులు కోరారు.అదే విధముగా తోటపల్లి దేవస్థానం అభివృద్ధి పనులుపై మంత్రివర్యులు అధి కారులతో సమీక్షించారు.గతంలో రెండుసార్లు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు తనను కలిశారని, దేవాలయం పునర్నిర్మాణము మరియు ప్రతిష్ఠకు తనను ఆహ్వానించారని, అయితే అప్పట్లో అనివార్య కారణాల వలన రాలేక పోయానని తెలియజేశారు.ఈ సందర్భంగాతోటపల్లి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజక వర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లు మంత్రి వర్యులకు తోటపల్లి అభివృద్ధి పనులు గురించి వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లా డుతూ తన పెళ్లి తోటపల్లి లోనే జరిగిందని మంత్రివర్యులు అచ్చం నాయుడుకు తెలియజేశారు. కళ్యాణ మండలం లేని లోటును తెలుసుకున్న అచ్చెన్నాయుడు దరఖాస్తు అందజేయాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు.తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో తోటపల్లిలో కళ్యాణ మండలం తీసుకు రావడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.మంత్రివర్యులను కలిసిన వారిలో సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు ( రాంబాబు) ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు,ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, సంతోషపురం ఎంపీటీసీ ప్రతినిధి యామల శ్రీనువాసరావు, కోశాదికారి తామాడ దుర్గారావు,ట్రస్ట్ సభ్యులు మార్కొండ పకీరునాయుడు,మా ర్కొండ గౌరునాయుడు,సర్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిట్-ఎన్ ఐ టి-క్లాట్ శిక్షణా కేంద్రాలు తెరవాలి



**అరకులోయ, జూన్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ మహానగరంలోని మారికవలసలో మూతపడి దర్శనమిస్తున్న నిట్,ఎన్ ఐ టి,క్లాట్ శిక్షణా కేంద్రాల తలుపులను తక్షణమే తెరవాలని రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, సహాయ కార్యదర్శి కె.చిన్నం నాయుడు డిమాండ్ చేశారు. అరకులోయ మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సురేంద్ర,చిన్నంనాయుడు విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి నిరుపయోగంగా పడి ఉన్న శిక్షణా కేంద్రాలను పరిశీలించామన్నారు.గిరిజన విద్యార్థుల భవితవ్యాన్ని మెరుగుపరిచే దిశలో విశాఖ మహానగరంలోని మారికవలసలో పాడేరు ఐటిడిఏ నిట్,ఎన్ ఐ టి,క్లాట్ వంటి శిక్షణ కేంద్రాలను నెలకొల్పినట్టు వారు తెలిపారు.గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిజన విద్యార్థులను ఎంపిక చేసి వారికి నిట్,ఎన్ ఐ టి,క్లాట్ వంటి వాటిపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చేందుకుగాను 2017- 18 సంవత్సరములో పాడేరు ఐటీడీఏ ఈశిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వారు వివరించారు.అయితే గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కేంద్రాలను కుంటి సాకులు చెబుతూ మూసివేయడం శ్రేయస్కారం కాదని వారు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ శిక్షణ కేంద్రాలు మూతబడినట్టు వారు చెబుతున్నారుఇప్పటికైన గిరిజన విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉన్న ఈ శిక్షణ కేంద్రాలను తిరిగి పాడేరు ఐటీడీఏ జోక్యం చేసుకొని తెరవాలని కిలో. సురేంద్ర,కె.చిన్నంనాయుడు డిమాండ్ చేశారు.శిక్షణా కేంద్రాలు మూతపడి ఉన్న విషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లనున్నామన్నారు.

## ఆర్ వి నగర్ నుంచి పాల గెడ్డ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలి



**చింతపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లోని గూడెం కొత్త వీధి మండలం ఆర్ వి నగర్ గ్రామం నుంచి పాలగెడ్డ వరకు రహదారి సౌకర్యం కల్పించా లనీ కోరుతూ, గూడెం కొత్త వీధి మండలానికి చెందిన వివిధ పంచాయతీ లకు చెందిన ప్రజాప్రతినిధులు , పార్టీ నాయకులు ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అపరిష్కృతం గా ఉన్న రహదారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీలేరు నాయకులు కారే శ్రీనివాస్. సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో. దుప్పులవాడ మాజీ సర్పంచ్ అల్లంగి రాజు, గుమ్మిరేవుల మాజీ సర్పంచ్ పూజారి బాబురావు, సీలేరు/దారకొండ నాయకులు సత్తిబాబు వానపల్లి అప్పారావు, పి మల్లు దొర, తో పాటు వార్డు సభ్యులు వంతల రామ చందర్, వంతల జగత్ రాయ్. తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంలో నిర్లక్ష్యం తగదు..

### ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు



**చింతపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** గూడెం కొత్త వీధి మండలం ఆర్ వి నగర్ నుంచి సీలేరు మీదుగా పాలగెడ్డ వరకు గల రహదారి అధ్వానంగా మారిందని, రహదారి నిర్మాణం లో ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యం తగదని, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. శుక్రవారం సీలేరు/దారకొండ దుప్పులవాడ, గుమ్మిరేవుల తదితర పంచాయతీల నుంచి వచ్చిన పలువురి ప్రజా ప్రతినిధులు, నాయకులు కలసి మాజీ మంత్రి బాలరాజు కు వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారి అధ్వానంగా మారిన విషయం అటు పాలకులకు ఇటు అధికారులకు తెలిసిందే నన్నారు. ఈ విషయంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకర మన్నా రు.గతం లో ఈ రహదారి నిర్మాణానికి సుమారు 13 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యా యని, ,అటవీ శాఖ అనుమ తులు కూడా వచ్చాయన్నారు. కానీ, పాలకులు/అధికారులు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ ప్రాంతం బాగుండాలని కోరుకొనే వ్యక్తి గా తాను మంత్రి గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు నిధులతో పలు అభివృద్ధి కార్య క్రమాలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. 4 రాష్ట్రాలకు ప్రదాన రహదారిగా ఉన్న ఈ రహదా రి ని. నిర్లక్ష్యం చేయడం తగద న్నారు. విశాఖ నుంచి భద్రాచలం, తెలంగాణ, ఒరిస్సా ఛత్తీస్ గడ్, తదితర రాష్ట్రాల కు వెళ్లే అంతరాష్ట్ర రహదారిని నిర్మించకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం బాధాకర మన్నారు.ఆర్ అండ్ బీ అధికారులను సంప్ర%శీ% దిస్తే, నిధులు లేవని సమాధాన మిచ్చా రన్నారు.పాడేరు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ను కలసి వినతిపత్రం అందజేస్తా మన్నారు. జిల్లా స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో అభివృద్ధి, కుంటుపడిందన్నారు. అల్లూరి జిల్లా లో ఉన్నత స్థాయి అధి కారులను పూర్తి స్థాయిలో నియమించా లన్నారు.ఇప్పటికే జిల్లా స్థాయిలో పలు కీలక శాఖలు ఖాళీ గా ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా ఛత్రాయిపల్లి బాధితులకు ఇప్పటివరకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని, పునరావాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో, దుప్పులవాడ, గుమ్మిరేవుల మాజీ సర్పంచ్ లు అల్లంగి రాజు,పూజారి బాబురావు నాయకులు కారే శ్రీనివాస్ సత్తిబాబు,అప్పారావు,మల్లుదొర,తో పాటు వార్డు సభ్యులు రామచందర్ జగత్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో పర్మినెంట్ పిఓను నియమించాలి



**డుంబ్రిగుడ, జూన్ 27, మేజర్‌న్యూస్:** ఐటీడీఏ లో పర్మినెంట్ పిఓను నియమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి. పోతురాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఇన్చార్జి పీ ఓ గా బాధ్యతలు తీసుకున్న అభిషేక్ గౌడ్ ద్వంద బాధ్యతలు ఉండడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇన్చార్జి పీవో ద్వంద బాధ్యతలు ఉండడం వల్ల కొన్ని శాఖల్లో పర్యవేక్షణ లేక కొరవడుతున్నాయని చెప్పారు. దీంతో ఆయా శాఖలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని పనులు జరగకపోవడం వల్ల అవసరం ఉన్నవారు పలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అనేక గ్రామాలతో పాటు వివిధ శాఖ కార్యాలయాల్లో అనేక సమస్యలు ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న పిఓ అదనపు బాధ్యతలు వల్ల పర్యటనలు నిలిచిపోతున్నాయని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని చెప్పారు . ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పర్మినెంట్ పిఓను ఐటీడీఏ లో నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వచ్చేనెల1న బాలికల ప్రత్యేక వసతి గృహం ప్రారంభం




**అరకులోయ, జూన్ 27, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలికల కోసం ప్రభుత్వం నిర్మించిన ప్రత్యేక వసతి గృహం ప్రారంభానికి సిద్ధంగా ఉంది.సర్వ శిక్ష అభియాన్ పథకం కింద నిర్మితమైన బాలికల ప్రత్యేక వసతి గృహాన్ని వచ్చే నెల ఒకటవ తేదీ మంగళవారం ప్రారంభించేందుకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మోహనరావు ఏర్పాట్లు చేస్తున్నారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం( కేజీబీవీ) తరహాలో ఈ ప్రత్యేక బాలికల వసతి గృహంలో ఎస్ టి,ఎస్ సి, బి సి, ఓ సి కులాలకు చెందిన బాలికలు బస చేసి విద్యనభ్యసించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ప్రభుత్వం ఉన్నత పాఠశాలతో పాటు ఇతరత్ర పాఠశాలల్లో చదివే తొమ్మిది,పది తరగతుల విద్యార్థినులతో పాటు ఇంటర్మీడియట్ చదివే బాలికలు ఈ ప్రత్యేక వసతి గృహాన్ని వినియోగించుకుంటారని ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు విలేఖరులకు తెలిపారు. 9వ తరగతికి 25 సీట్లు,పదవ తరగతికి 25 సీట్లు, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను 50 సీట్లు వంతున మొత్తం 100 సీట్లతో ఈ విద్యా సంవత్సరం వసతి గృహం నిర్వహింపబడుతుందని ఆయన చెప్పారు.ఈ మేరకు కస్తూర్బా నాల్గవ బాలికల వసతి గృహం అని నామకరణం చేసిన బాలికల ప్రత్యేక వసతి గృహంలో ప్రవేశించేందుకు ఆసక్తి కనబరిచే బాలికలు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.దీనికి సంబంధించిన వివరాల కోసం తనను సంప్రదించవచ్చని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మోహన్ రావు పేర్కొన్నారు.

## జగన్నాథ రథోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చన్న నాయుడు, ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం జూన్ 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో జగన్నాథ రథోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతోంది. వందలాది మంది భక్తులు స్వామివారి రథయాత్రలో పాల్గొని జయహొ జగన్నాథ అంటూ నినదించారు ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర జగన్నాథ రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ జగన్నాథ స్వామి ఆశీస్సులు పార్వతిపురం నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని ఈ ప్రాంతమంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని స్వామిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

## బహిరంగ మలవిసర్జన నిరోధించాలి

### : ఎంపీడీవో వెంకన్న బాబు



**రావికమతం, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో బహిరంగ మల విసర్జన నిర్మూలనకు పంచాయతీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలని ఎండిఓ కే వెంకన్నబాబు ఆదేశించారు. మండల పరిషత్ లో పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది కి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి సంపద కేంద్రానికి తరలించేందుకు పారిశుధ్య కార్మికులను చైతన్యవంతులు చేయాలని సూచించారు. నిర్దేశించిన కాలంలో త్రాగునీటి పథకాలను క్లోరినేషన్ చేయించాలన్నారు. పంచాయతీకి చెందిన ఆస్తులు అన్ని జియో టాకింగ్ చేయాలని తెలిపారు. త్రాగునీరు సరఫరా , వీధిలైట్లు పనితీరు , పారిశుధ్యం పనులు పై ప్రజల్లో వ్యతిరేకత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రభుత్వం పంచాయితీ లలో కొనసాగే సేవలు పై ఆరా తీస్తుందన్నారు . ఈ కారణంగా ప్రజల్లో వ్యతిరేకిత లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈనెల 30 నుంచి జూలై రెండు వరకు నర్సీపట్నంలో నిర్వహించనున్న మహిళ సర్పంచుల శిక్షణకు మండలంలో మహిళా సర్పంచులు కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో స్వామి పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలి

### : డిప్యూటీ ఎండిఓ స్వామి



**రావికమతం, జూన్ 27, మేజర్‌న్యూస్:** ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రీన్ అంబాసిడర్లు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని డిప్యూటీ ఎండిఓ స్వామి ఆదేశించారు. శుక్రవారం మండలంలో గర్లికం గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు ఆయన తనిఖీ చేశారు . వీధులు శుభ్రం చేయడంతో పాటు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని తెలిపారు. గ్రామంలోఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా చెత్త నుంచి ఎరువును తయారు చేసి పంచాయతీకి ఆదాయం సమకూరుస్తున్న సిబ్బందిని కార్యదర్శి స్వామిని డిప్యూటీ ఎండిఓ అభినందించారు.

## రైవాడలో 103 మందికి కంటి వైద్య పరీక్షలు




**దేవరాపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ గ్రామానికి చెందిన సామాజిక వారధి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం రైవాడలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 103 మందికి కంటి వైద్య పరీక్షలు జరిపారు. అందులో 20 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. ఈ వైద్య శిబిరంలో ఆప్తలమిక్ ఆఫీసర్ అన్నమరియాతో పాటు శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, వైసీపీ నాయకులు చల్లా నాయుడు, ఊర్రోకల అప్పారావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ. రమణ, శంకర్ ఫౌండేషన్ మేనేజర్ ఏం. చంద్ర శేఖర్, ఎస్. అప్పలరాజు, కె. బ్రహ్మాజీ, కె. వెంకటరావు, ఏ. నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### - ఎంపీడీవో ఎం వి సువర్ణరాజు




**దేవరాపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో ఎం వి సువర్ణరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతోనే మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సిబ్బందితో గ్రామంలో పర్యటించారు. తడి,పొడి చెత్త వేరు చేసే విధానాన్ని శానిటేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెత్తతో సంపద తయారీ కేంద్రం నిర్వహణపై క్లాప్ మిత్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.కె.వి ప్రసాద్, మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను తమ పాఠశాలలో జాయిన్ చేయించండి



**రావికమతం, జూన్ 27, మేజర్‌న్యూస్:** మేడివాడ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఐదేళ్లు ఉండిన విద్యార్థులను జాయిన్ చేయాలని ఉపాధ్యాయులు శుక్రవారం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం తమ పాఠశాలను ఈ ఏడాది మోడల్ ప్రాథమిక పాఠశాలగా స్థాయి పెంచిందని ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ లక్ష్మి తెలిపారు. తమ పాఠశాలలో గత విద్య సంవత్సరంలో ఒకటి రెండు తరగతుల మాత్రమే ఉండేవన్నారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులు లో ఈ పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించి ఐదవ తరగతి వరకు కొనసాగే విధంగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు తమ పాఠశాల నుంచి మేడివాడ హైస్కూల్ కు వెళ్లిన మూడు నాలుగు తరగతి విద్యార్థులు తిరిగి తమ పాఠశాలకు తీసుకొచ్చామని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం ఉచితంగా అందజేస్తుందన్నారు. వీటితోపాటు ఉత్తమమైన విద్య కూడా బోధిస్తామని ఆమె హామీ ఇచ్చారు ఈ కారణంగా బడి ఈడు పిల్లలను తమ పాఠశాలలో జాయిన్ చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ వి వెంకట నరసింహమూర్తి, ఉపాధ్యాయులు హరి ప్రసాద్ ఎం అప్పారావు కే పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలిసిన యాళ్ళ వరహాల బాబు



**పాయకరావుపేట, జూన్ 27, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట తహసీల్దార్ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఉమా మహేశ్వరరావును శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు మర్యాదాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు చిక్కాల శ్రీను,అది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎం. అలమండ గ్రామంలో శుక్రవారం రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఎం. అలమండ రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు చేసే రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. వరి సాగులో రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాడి జగన్, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, గొర్లె గోవింద, పాలిపిరెడ్డి రమణ, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బ్యాడ్మింటన్‌లో ఫైనల్‌కి చేరుకున్న యువ కెరటం




**కే కోటపాడు, జూన్ 27, మేజర్‌న్యూస్:** కె .కోటపాడు మండలంలో మట్టిలో మాణిక్యాలు తవ్వికొలది వెలుగులోకి వస్తున్నాయని చెప్పాలి. వివరాల్లోకి వెళితే కె .కోటపాడు గ్రామానికి చెందిన పప్పు సత్యనారాయణ కుమారుడు పప్పు నోమాన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో తన సత్తా చూపిస్తున్నాడు. గోవాలో మనోహర్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన అండర్ 13 జాతీయ ఆల్ ఇండియా యానెక్స్ సనైజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ రసవత్తరంగా జరిగింది. ఈ ఆటలో కె .కోటపాడు గ్రామానికి చెందిన పప్పు నోమాన్ ఫైనల్ కు చేరుకొని తన సత్తా చాటుకున్నాడు. ఈ సందర్భంగా నోమాన్ తండ్రి పప్పు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అతి చిన్న వయసులో నోమాన్ ఆట అందరిని ఆకర్షిస్తుందని ఆయన అన్నారు. ప్రకాష్ పడుకునే బ్యాడ్మింటన్ అకాడమీ బెంగళూరులో శిక్షణ తీసుకున్నారని తండ్రి తెలియజేశారు. సెమీఫైనల్ 21-19 21-15 నేషనల్ నెంబర్ వన్ అపజయం ఎరుగని జస్వంత్ ను ఓడించిన ఘనత నోమాన్ కి మాత్రమే దక్కిందని అన్నారు. శనివారం జరుగు ఫైనల్లో పప్పు నోమాన్ విజయం సాధించాలని తండ్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## రథయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**వి మాడుగుల, జూన్ 27, మేజర్‌న్యూస్:** మాడుగు ల ల్లో శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్ లావణ్య మాడుగుల ఎంపిపి తాళ్లపరెడ్డి వెంకట రాజారామ్ ప్రారంభించారు అంతకు స్వామివారిని దర్శించుకుని ఆలయ కమిటీ వారు సా లువలు తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణరావు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ మండల ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మండల నలుమూల నుండి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.